**విలేఖరులు కావలెను**

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:278 | ఆదివారం మే 10, 2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00




## పట్టణ జనాభాకు అనుగుణంగా వసతులు

# సిగ్నల్ ఫ్రీ సిటీగా హైదరాబాద్ అభివృద్ధి

» రోడ్ల విస్తరణతో పాటు మల్టీ ట్రాన్స్‌పోర్ట్ సిస్టమ్
» పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సమావేశంలో సిఎం రేవంత్



**హైదరాబాద్,మే9 :**
ఆధునీకరణ, పట్టణీకరణతో భవిష్యత్తులో మరిన్ని కొత్త సవాళ్లను ఎదుర్కోవాల్సి ఉంటుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. పెరుగుతున్న పట్టణ జనాభాకు అనుగుణంగా మౌలిక వసతులను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. హైదరాబాద్ నగరాన్ని ట్రాఫిక్ ఫ్రీ నగరంగా తీర్చిదిద్దే ప్రయత్నం చేస్తున్నామని చెప్పారు. సిగ్నల్ ఫ్రీ సిటీగా హైదరాబాద్ నగరాన్ని తీర్చిదిద్దే ప్రణాళికలతో ముందుకు వెళ్తున్నామన్నారు. పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సమావేశంలో సీఎం మాట్లాడుతూ.. అండర్ పాస్, సర్ఫేస్, ఎలివేటెడ్ అనే త్రీ లెవెల్ విధానాన్ని తీసుకురావాలని నిర్ణయించు కున్నామని చెప్పారు.ట్రాఫిక్ నియంత్రణకు కేవలం రోడ్ల విస్తరణ మాత్రమే సరిపోదని.. మల్టీ ట్రాన్స్‌పోర్ట్ సిస్టమ్‌ను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని సీఎం వెల్లడించారు. పార్కింగ్ ఇబ్బందులను అధిగమించేందుకు నగరంలో మల్టీ లెవెల్ పార్కింగ్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. రాష్ట్రాన్ని మూడు భాగాలుగా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందించామని తెలిపారు. ప్యూర్,క్యూర్, రేర్ అభివృద్ధిని మూడు భాగాలుగా విభజించుకున్నామన్నారు. ఔటర్ రింగ్ రోడ్డు ఏరియాను సర్వీస్ సెక్టార్‌గా గుర్తించా మన్నారు. ఔటర్ రింగ్ రోడ్డు బయట, రీజనల్ రింగ్ రోడ్డు లోపల ఉన్న ఏరియాను మాన్యూఫ్యాక్చర్ సెక్టార్‌గా గుర్తించామని తెలిపారు. రీజనల్ రింగ్ రోడ్డు బయట ఉన్న ఏరియాను అగ్రికల్చర్ సెక్టార్‌గా గుర్తించామని అన్నారు. తెలంగాణ సమగ్ర అభివృద్ధికి సంబంధించి తెలంగాణ రైజింగ్-2047 మాస్టర్ ప్లాన్‌ను ఆవిష్కరించుకున్నామని ముఖ్యమంత్రి అన్నారు. మూసీ రివర్ ఫ్రంట్‌ను అభివృద్ధి చేయడంతో పాటు మన సంస్కృతికి అనుసంధానం చేయబోతున్నట్లు తెలిపారు. నగరంలో కాలుష్య నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇందులో భాగంగా హైదరాబాద్‌లో ఆర్టీసీలో ఈవీ బస్సులను తీసుకొస్తున్నామని అన్నారు. కోర్ అర్బన్ రీజియన్ పరిధిలో ఆటోలకు ఉచితంగా రెట్రో ఫిట్టింగ్ చేయించి ఈవీ వాహనాలుగా మార్చబోతున్నామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.ఆధునికీకరణ, పట్టణీకరణతో భవిష్యత్‌లో మరిన్ని కొత్త సవాళ్లు ఎదుర్కోవాల్సి ఉంటుందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. పెరుగుతున్న పట్టణ జనాభాకు అనుగుణంగా మౌలిక వసతులను అభివృద్ధి చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. సచివాలయంలో నిర్వహించిన పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. కమిటీ ఛైర్మన్ మాగుంట శ్రీనివాసులురెడ్డి, సీఎస్ రామకృష్ణారావు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు హాజరయ్యారు. గృహనిర్మాణం, పట్టణ వ్యవహారాలపై సమావేశంలో చర్చించారు.

మిగతాద్ది 2 లో

## నేడు ప్రధాని మోడీ రాక
## నగరంలో ట్రాఫిక్ ఆంక్షలు విధింపు



**హైదరాబాద్,మే9**
భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆదివారం భాగ్యనగర పర్యటనకు రానున్నారు. సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్స్‌లో భారీ బహిరంగ సభలో మోదీ పాల్గొని ప్రసంగించ నున్నారు. ప్రధాని పర్యటన నేపథ్యంలో అటు పోలీసులు, ఇటు ప్రభుత్వం పకడ్బందీ ఏర్పాట్లు పూర్తి చేశాయి. ప్రధాని మోదీ ఆదివారం మధ్యాహ్నం 2:50 నిమిషాలకు ప్రత్యేక విమానంలో బేగంపేట విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడి నుంచి నేరుగా సభ జరిగే పరేడ్ గ్రౌండ్స్‌కు బయలుదేరుతారు.ప్రధాని పర్యటనను దృష్టిలో ఉంచుకుని పోలీసులు అత్యంత కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేశారు. పరేడ్ గ్రౌండ్స్ పరిసరాల్లో మూడంచెల భద్రతా వలయాన్ని నిర్మించారు. సుమారు 2,000 మందికి పైగా పోలీసులతో పాటు, ప్రత్యేక రక్షణ బృందాలు, స్నైపర్లు, ముఫ్తీ పోలీసులు, క్విక్ రెస్పాన్స్ టీమ్స్ రంగంలోకి దిగాయి. ప్రధాని పర్యటన, బహిరంగ సభ కారణంగా సికింద్రాబాద్ పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. మధ్యాహ్నం 2 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకూ ఈ ఆంక్షలు అమల్లో ఉండనున్నాయి. ముఖ్యంగా బేగంపేట ఎయిర్‌పోర్ట్ నుంచి పరేడ్ గ్రౌండ్స్ వరకు వెళ్లే ప్రధాన రహదారులతో పాటూ సికింద్రాబాద్ పరిసరాల్లో వాహనాల రాకపోకలను నియంత్రించనున్నారు. వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాలని ట్రాఫిక్ పోలీసులు సూచించారు



2లో..

## దుర్గమ్మను దర్శించుకున్న లోకేశ్

▪ పూర్ణకుంభ స్వాగతం పలికిన అధికారులు

**విజయవాడ,మే9 :**
ప్రముఖ పుణ్యక్షేత్రం విజయవాడ ఇంద్రకిలాద్రిపై కనకదుర్గమ్మను ఐటీ శాఖ మంత్రి, టీడీపీ నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేశ్ దర్శించుకున్నారు. శనివారం ఉదయం ఆలయానికి వచ్చిన మంత్రికి దేవాదాయ కమిషనర్ రాంచంద్ర మోహన్, ఆలయ ఈవో శీనా నాయక్, పాలక మండలి చైర్మన్ బొర్ర రాధా కృష్ణ.. పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు.

### ఎట్టకేలకు తమిళనాడు
## ఉత్కంఠకు తెర

- తమిళనాడు కొత్త సిఎంగా విజయ్
- విజయ్‌ను నియమిస్తూ గవర్నర్ ఉత్తర్వులు
- నేడు పది గంటలకు సిఎంగా విజయ్ ప్రమాణం
- మద్దతు లేఖలు సమర్పణ..గంటన్నరకు పైగా చర్చలు
- గవరనర్ లేఖతో బయటకు వచ్చిన టివికె అధినేత
- 13లోగా మెజార్టీ నిరూపించుకోవాలని గవర్నర్ సూచన
- ప్రభుత్వానికి బయటనుంచి మద్దతుకు చిన్న పార్టీల నిర్ణయం




**చెన్నై,మే9**
తమిళనాడు రాజకీయాల్లో అనిశ్చితి వీడింది. సిఎంగా జోసెఫ్ విజయ్ నియమితులయ్యారు. దీంతో ఆయన నేడు ఉదయం పదిగంటలకు తమిళనాడు సిఎంగా ప్రమాణం చేయనున్నారు. నెహ్రూ స్టేడియంలో ఏర్పాట్లు పూర్తయ్యాయి.

2లో..



## 50 ఏళ్ల అవసరాలకు అనుగుణంగా విశాఖ అభివృద్ధి

» రాంబిల్లి నుంచి భోగాపురం వరకు 102 కి.మీ మేర రింగు రోడ్డు
» వీఎంఆర్డీఏ మాస్టర్‌ప్లాన్‌పై మంత్రి నారాయణ సమీక్ష

**విశాఖపట్నం,మే9 :**
రానున్న 50 ఏళ్లలో విశాఖ నగర అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని సెమీ రింగురోడ్డు నిర్మిస్తున్నామని ఏపీ మంత్రి నారాయణ అన్నారు. రాంబిల్లి నుంచి భోగాపురం వరకు 102 కి.మీ మేర రింగు రోడ్డు నిర్మాణం చేపడతామని చెప్పారు.

2 లో

# కాళేశ్వరంను తక్కువ చేసే యత్నం

» అధికారంలో ఉండగా ప్రాణహిత కోసం చేసిందేమీ లేదు
» కెసిఆర్ ముందుచూపుతోనే కాళేశ్వరం నిర్మాణం
» బిఆర్ఎస్ నేత హరీష్ రావు విమర్శలు



**సిద్దిపేట,మే9 :**
కటిక చీకట్లోనూ కారుదీపం లాంటిది కాళేశ్వరం అని హరీశ్‌రావు తెలిపారు. ఎంత కరవు వచ్చినా నదిలో నీళ్లు ప్రవహించే సత్తా మేడిగడ్డకు ఉందని పేర్కొన్నారు. కేసీఆర్ ముందుచూపుతో ఆలోచించి కాళేశ్వరం నిర్మాణం చేపట్టారని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టును తక్కువ చేసి మాట్లాడితే తెలంగాణకు ద్రోహం చేసినట్లే అవుతుందని అన్నారు. సిద్దిపేటలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో హరీశ్‌రావు మాట్లాడుతూ.. తెలంగాణ నీటి సౌలభ్యతను తక్కువ చేసి మాట్లాడకండి అని హితవు పలికారు. జలహారతి అంటూ డ్రామాలు తప్ప కాంగ్రెస్‌లో నిజాయితీ లేదని విమర్శించారు. ఆనాడు ఏడున్నరేళ్లు.. ఈనాడు రెండున్నరేళ్లు కాంగ్రెస్ డ్రామాలు చేసిందని మండిపడ్డారు.

మిగతాది 2లో



# బెంగాల్ సిఎంగా సువేందు అధికారి

- ఆయనతోపాటు ఐదుగురు మంత్రుల ప్రమాణం
- ప్రమాణం చేయించి గవర్నర్ఆర్ఎన్ రవి
- హాజరైన ప్రధాని మోడీ, కేంద్రమంత్రులు
- చంద్రబాబు సహా పలు రాష్ట్రాల సిఎంలు హాజరు



**కోల్‌కతా,మే9 :**
పశ్చిమ బెంగాల్‌లో మొట్టమొదటిసారి కమలదళ సర్కారు కొలువుదీరింది. రాష్ట్ర నూతన ముఖ్యమంత్రిగా భాజపా నేత సువేందు అధికారి శనివారం ప్రమాణస్వీకారం చేశారు. కోల్‌కతాలోని బ్రిగేడ్ పరేడ్ గ్రౌండ్‌లో అట్టహాసంగా జరిగిన కార్యక్రమంలో సువేందు చేత బెంగాల్ గవర్నర్ ఆర్.ఎన్.రవి ప్రమాణం చేయించారు.

2 లో

### రాష్ట్రంలో శాంతిభద్రతలు
## క్షీణించాయి

» సిఎం చేతిలో హోం ఉన్నా సమీక్షలు లేవు
» చట్టం ఎవరికైనా ఒక్కటిగానే ఉండాలి
» బండి భగీరథ్ కేసు నేపథ్యంలో సబిత వ్యాఖ్యలు



**హైదరాబాద్,మే9 :**
కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడిపై పోక్సో కేసు నమోదైనట్లు వార్తలు వచ్చిన విషయంపై మాజీహోంమంత్రి సబితా ఇంద్రారెడ్డి స్పందించారు. 17 సంవత్సరాల బాలికకు బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్ ఆల్కహాల్ తాగించి అత్యాచారం చేయించడంతో పేట్‌బషీరాబాద్‌లో కేసు నమోదైనట్లు సమాచారం.

## తుమ్మడిహట్టిపై ప్రధానిని ఒప్పించండి
### కాంగ్రెస్ ప్రభుత్వానికెఇ జీవన్ రెడ్డి సవాల్



**జగిత్యాల,మే9**
తుమ్మడిహట్టి బ్యారేజీ పూర్తి చేసి ప్రాణహిత జలాలను ఎల్లంపల్లికి మళ్లించాకే.. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ ఓట్లు అడగాలని బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.జీవన్ రెడ్డి పేర్కొన్నారు.తుమ్మడిహట్ట ఇపేరుతో కాంగ్రెస్ రాజకీయం చేస్తోందని మండిపడ్డారు. రెండున్నరేళ్లయినా తట్టెడు మట్టి కూడా ఎత్తకేండా ఇప్పుడు హడావిడి చేస్తున్నారని ఆరోపించారు. మెట్‌పల్లి వ్యవసాయ మార్కెట్ యార్డును ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్, మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావుతో కలిసి ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా వరి, మక్కల కొనుగోళ్లు, తరలింపులో జాప్యంపై మండిపడ్డారు. ప్రధాన మంత్రి మోదీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిది 'బడే బాయ్ చోటే బాయ్' బంధమని, హైదరాబాద్‌కు రానున్న ప్రధానికి తుమ్మిడిహట్టిపై విన్నవించి అంగీకారం తీసుకు వస్తే పాలాభిషేకం చేస్తామన్నారు. పగుళ్లు వచ్చిన మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్లకు కాంట్రాక్టర్ మరమ్మతులు చేస్తానన్నా ప్రభుత్వం ఎందుకు అంగీకరించడం లేదని ప్రశ్నించారు.

## బండి తనయుడు భగీరథ్‌పై ఫోక్సో కేసు

**- మైనార్ బాలికపై అత్యాచరం జరిపినట్లు ఫిర్యాదు**



**హైదరాబాద్,మే9 :**
కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, తెలంగాణ భారతీయ జనతా పార్టీ కీలక నేత బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్‌పై పోక్సో కేసు నమోదు అయినట్లు సమాచారం. ఒక 17 ఏళ్ల బాలికకు బలవంతంగా మద్యం తాగించి, హైదరాబాద్‌లోని మొయినాబాద్ ఫామ్‌హౌస్‌తో పాటు మరికొన్ని ప్రాంతాల్లో ఆమెపై అత్యాచారానికి పాల్పడినట్లు ఆరోపణలు వస్తున్నాయి.

02

# బెంగాల్ సీఎంగా సువేందు అధికారి

మొదటిపేజీ తరువాయి

శ్చిమ బెంగాల్‌లో బీజేపీ ప్రభుత్వం కొలువుదీరింది. రాష్ట్ర 9వ ముఖ్యమంత్రిగా సువేందు అధికారి ప్రమాణ స్వీకారం చేశారు. అగ్నిమిత్ర పాల్, దిలీప్ ఘోష్, అశోక్ కిర్తానియా, నిశిత్ ప్రామాణిక్, క్షుదిరామ్ టుడు మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. కోల్‌కతాలోని బ్రిగేడ్ పరేడ్ గ్రౌండ్స్‌లో శనివారం జరిగిన ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కేంద్రమంత్రులు జేపీ నడ్డా, రాజ్‌నాథ్ సింగ్, రామ్మోహన్ నాయుడు, ఎన్డీయే పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు చంద్రబాబు నాయుడు, యోగి ఆదిత్యనాథ్, రేఖా గుప్తా, భాజపా జాతీయాధ్యక్షుడు నితిన్ నబిన్ తదితరులు హాజరయ్యారు. పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ప్రభంజనం సృష్టించిన సంగతి తెలిసిందే. బీజేపీ 207 స్థానాల్లో ఘన విజయం సాధించింది. అధికార తృణమూల్ కాంగ్రెస్ పార్టీ 80 సీట్లకే పరిమితం అయింది. సువేందు అధికారి రెండు చోట్ల పోటీ చేశారు. నందిగ్రామ్, భవానీపూర్ నుంచి ఆయన బరిలో నిలిచారు. భవానీపూర్ పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ప్రాతినిధ్యం వహించిన నియోజకవర్గం కావటం విశేషం. సువేందు భవానీపూర్‌లో మమతాపై 15 వేల ఓట్ల మెజార్టీతో గెలుపు సాధించారు. అవివాహితుడైన 55 ఏళ్ల సువేందు.. బెంగాల్ కు 9వ సీఎంగా ప్రమాణం చేశారు. ఈ పదవి చేపట్టిన తొలి భాజపా నేతగా అరుదైన చరిత్ర సృష్టించారు. 1970 డిసెంబరు 15న బెంగాల్ తూర్పు మేదినీపూర్ జిల్లాలో సువేందు జన్మించారు. 1998లో మమతా బెనర్జీ స్థాపించిన తృణమూల్ కాంగ్రెస్‌లో చేరారు. అప్పటినుంచి దీదీకి నమ్మినబంటులా మారారు. 2004లో తమలుక్ నుంచి ఎంపీగా పోటీ చేసి ఓడిపోయారు. 2006లో తొలిసారి కాంథీ దక్షిణ్ నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఆ తర్వాత రెండుసార్లు ఎంపీగా గెలిచి లోక్‌సభకు వెళ్లారు.గతంలో మమతా బెనర్జీ క్యాబినెట్‌లో మంత్రిగా పని చేశారు. మమత మేనల్లుడి కారణంగా ఆమెతో విభేదించి.. 2020లో టీఎంసీని వీడి కాషాయ తీర్థం పుచ్చుకున్నారు. అప్పటినుంచి రాష్ట్రంలో భాజపాను ముందుండి నడిపించారు. ఈ ఏడాది అసెంబ్లీ ఎన్నికల్లో కమలం పార్టీ విజయం సాధించడంలో కీలక పాత్ర పోషించారు. 2021 అసెంబ్లీ ఎన్నికల్లో నందిగ్రామ్‌లో, తాజా ఎన్నికల్లో భవానీపూర్‌లో మమతా బెనర్జీని రెండుసార్లు ఓడించి సంచలనం సృష్టించారు.

## కాళేశ్వరంను తక్కువ చేసే యత్నం

మొదటిపేజీ తరువాయి

మేడిగడ్డ మరమ్మతు చేసి సాగు, తాగు నీళ్లు ఇచ్చేందుకు కృషి చేయాలని సూచించారు. నాలుగేళ్లలో ప్రాణహితను పూర్తి చేస్తామని చెప్పి.. ఇప్పటివరకు తట్టెడు మట్టి తీయలేదని హరీశ్‌రావు మండిపడ్డారు. 2024-25 బ్జడెట్‌లో ప్రాణహితకు రూ.2కోట్లు కేటాయించారని హరీశ్‌రావు తెలిపారు. 2025-26 బడ్జెట్‌లో ప్రాణహితకు రూ.30కోట్లు కేటాయించారని పేర్కొన్నారు. ఈ ఏడాది బడ్జెట్‌లో ప్రాణహిత చేవెళ్లకు పెట్టింది రూ.50కోట్లు అని అన్నారు. తిప్పి తిప్పి రూ.84 కోట్లే కేటాయించారని.. వీటితో ప్రాణహిత పూర్తవుతందా అని ప్రశ్నించారు.

నిజంగానే కట్టే ఆలోచన ఉంటే బ్జడెట్‌లో నిధులు పెంచాలి కదా అని నిలదీశారు. ప్రాణహితకు సంబంధించి రూ.11వేల కోట్ల పనులు పూర్తయ్యాయని నిన్న రేవంత్ రెడ్డి అబద్ధాలు చెప్పాడని మండిపడ్డారు. అసలు కాంగ్రెస్ హయాంలో భూసేకరణ, పనునలకు అయిన ఖర్చు రూ.3708 కోట్లు అని తెలిపారు. రేవంత్ రెడ్డి చెబుతున్న అబద్ధాలకూ హద్దూ పద్దూ ఉండాలని అన్నారు. ఆనాడు జలయజ్ఞం కాదు.. ధన యజ్ఞం అన్న రేవంత్ ఇవాళ గొప్పలు మాట్లాడుతున్నాడని విమర్శించారు. ఊసరవెల్లిలా రేవంత్ రెడ్డి రంగులు మారుస్తున్నాడని మండిపడ్డారు. 30 నెలలుగా కుంగిన మేడిగడ్డ పిల్లర్లను మరమ్మతు చేయలేకపోయారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మండుటెండల్లోనూ 6400 క్యూసెక్కుల నీరు పోతుందని అన్నారు. మేడిగడ్డ మరమ్మతు చేస్తే కేసీఆర్‌కు పేరొస్తదని తమ్మడిహట్టి అంశం తీసుకొస్తున్నారని తెలిపారు. రాష్ట్రం గురించి రేవంత్ రెడ్డి ఏ మాత్రం ఆలోచించడం లేదని విమర్శించారు.

## రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించాయి

మొదటిపేజీ తరువాయి

ఈ నేపథ్యంలో మాజీ మంత్రి సబితారెడ్డి మాట్లాడుతూ.. ఒకప్పుడు తెలంగాణ పోలీస్ అంటే దేశంలో మొదటి స్థానంలో దక్షిణాది రాష్ట్రాల్లో కూడా మొదటి స్థానంలో నిలిచిందన్నారు. అలాంటి పోలీసులు ఈ రోజు దేశంలోనే వెనకడుగు వేస్తున్న రాష్ట్రంలో తెలంగాన ఉందంటే బాధ అనిపిస్తుంది. ఆందోళన కూడా కనిపిస్తుంది.. ప్రభుత్వాలు మారుతుంటాయి. దాంతోపాటు ప్రాధాన్యాతలు కూడా మారుతాయి. కానీ ప్రాథమిక బాధ్యత అయిన శాంతిభద్రతలు విస్మరిస్తే రాష్ట్రమే అధోగతి పాలవుతుందని అనడానికి ఈ రెండున్నర సంవత్సరాలు ఉదాహరణన్నారు.. మన రాష్ట్రంలో శాంతి భద్రతలు అనగానే రాజకీయ వేధింపులు, ప్రతిపక్షంలో ఉన్నవారిని ట్రాప్ చేయడం తప్పితే ఏం జరగుతుంది రాష్ట్రంలో అనేదానిపై రివ్యూ చేసుకునే పరిస్థితిలో ఈ ప్రభుత్వం ఉంది. తెలంగాణ సాధించుకున్నమంటే ఏదో భౌగోళికంగా సాధించుకున్నది కాదు. ప్రశాంతమైన వాతావరణం ఉండాలి.. పెట్టుబడులు వెల్లువలా రావాలి. ఈ రాష్ట్రంలో ఉన్న యువత అందరికీ ఉపాధి దొరకాలినే ఆలోచనతో ఈ రాష్ట్రాన్ని సాధించుకున్నం అని అన్నారు. ఉాష్ట్రంలో శాంతి భద్రతలు కాపాడాల్సిన ప్రభుత్వానికి ఉందని విజ్ఞప్తి చేస్తున్నా. రాష్ట్రంలో శాంతి భద్రతల విషయంలో ఎక్కడ ఏ సమస్య ఉన్నా హోంమంత్రి దగ్గరకు పరెగెత్తేవాళ్లు. రాష్ట్రంలో హోంమంత్రి లేరు. ఎందుకంటే ముఖ్యమంత్రే హోం మంత్రి. కానీ ఒక్కోసారి ఆ బాధ్యతను విస్మరించాలరేమో అనిపిస్తుంటుంది. ఎప్పుడు వెళ్లినా ముఖ్యమంత్రి కమాండ్ కంట్రోల్ సెంట్రల్‌లో సమీక్ష చేస్తున్నారని ఎప్పుడూ వింటుంటాం. ఏం సమీక్ష చేస్తున్నారని.. అనుకుంటే ఒక హోంశాఖ తప్ప మిగితా అన్ని సమీక్షలు జరుగుతంటాయి. కానీ కమాండ్ కంట్రోల్‌లో కూర్చొని హోంశాఖను సమీక్షించాలన్న ఆలోచన ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి లేదని చెప్పుకోవాల్సి రావడం బాధాకరమైన విషయమన్నారు. కేంద్రమంత్రి కొడుకా.. వేరే వ్యక్తి కొడుకా అని కాదు.. తప్పు చేసినప్పుడు సామాన్యుడికి ఏ చట్టం ఉంటుందో ఆయనకు కూడా అదేచట్టం ఉండాలే. ఎవరైతే కంప్లెయింట్ ఇచ్చారో దాన్ని రిసీవ్ చేసుకోవాలె. కచ్చితంగా పోక్సో కేసు పెట్టాల్సిందే. ఎందుకంటే రిపోర్ట్ తీసుకుంటే ఆ అమ్మాయి 17 ఏండ్లు అని విన్నా. కాబట్టి పెట్టాల్సిందే. కేసు రిజిస్టర్ చేయాల్సిందే. చట్టపరంగా చర్యలు తీసుకోవాల్సిందని సబిత అన్నారు.

## బండి తనయుడు భగీరథ్‌పై ఫోక్సో కేసు

మొదటిపేజీ తరువాయి

ఈ వేధింపుల కారణంగా బాధితురాలు రెండుసార్లు ఆత్మహత్యకు ప్రయత్నించినట్లు సమాచారం. చివరికి గత అర్ధరాత్రి ఆమె పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. అయితే, మొదట్లో బండి భగీరథ్‌పై కేసు నమోదు చేసేందుకు పోలీసులు వెనుకాడటంతో పోలీస్ స్టేషన్ వద్ద సుమారు ఆరు గంటల పాటు హైడ్రామా చోటుచేసుకుంది. ఆ తర్వాత బాధితురాలి నుంచి ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు. అయితే ఈ కేసు అనంతరం బండి సంజయ్ కొడుకు భగీరాథ్ మరోసారి సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారాడు. ఇంతకుముందు కూడా కాలేజీలో ఒక విద్యార్థిపై దాడి చేసి భగీరథ్ వార్తల్లో నిలిచిన సంగతి తెలిసిందే. అయితే భగీరథ్‌పై పాత వివాదాల నేపథ్యంలో దర్శకుడు రామ్ గోపాల్ వర్మ గతంలో చేసిన ట్వీట్ ఇప్పుడు మళ్ళీ వైరల్‌గా మారింది. భగీరథ్‌ను ఇరాక్ మాజీ నియంత సద్దాం హుస్సేన్ కుమారుడు ఉదయ్ హుస్సేన్‌తో పోలుస్తూ ఆర్జీవీ అప్పట్లో చేసిన పోస్ట్ ప్రస్తుతం సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా నిలిచింది.

## దుర్గమ్మను దర్శించుకున్న లోకేశ్

మొదటిపేజీ తరువాయి

అమ్మవారి ఆలయంలో లోకేశ్ ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారి దర్శనం అనంతరం లోకేశ్‌కు వేద పండితులు ఆశీర్వాదం అందించగా... అమ్మవారి చిత్రపటాన్ని, ప్రసాదాన్ని ఆలయ అధికారులు అందజేశారు. లోకేశ్ రాకతో టీడీపీ నాయకులు, కార్యకర్తలు భారీగా దుర్గమ్మ ఆలయానికి చేరుకున్నారు. అమ్మవారి దర్శనం అనంతరం ఆలయ అభివృద్ధి గురించి అధికారులను మంత్రి అడిగి తెలుసుకున్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అమ్మవారి దర్శనం కల్పించాలని అధికారులకు తెలిపారు. అనంతరం ఏపీ ప్రభుత్వ సలహాదారులు వేమూరి రవి కుమారు కుమారుడు కిరణ్ వివాహ వేడుకల్లో మంత్రి లోకేశ్ పాల్గొన్నారు.

# 50 ఏళ్ల అవసరాలకు అనుగుణంగా విశాఖ అభివృద్ధి

మొదటిపేజీ తరువాయి

వీఎంఆర్డీఏ మాస్టర్‌ప్లాన్‌పై మంత్రి కొండపల్లి శ్రీనివాస్‌తో కలిసి అధికారులతో నారాయణ సమీక్ష నిర్వహించారు. అనంతరం మీడియాతో ఆయన మాట్లాడారు. నగరం అభివృద్ధి చెందాలంటే మాస్టర్ ప్లాన్ అవసరం. దీనిపై ప్రజా ప్రతినిధులు, అధికారులతో సమీక్ష నిర్వహించాం. మాస్టర్‌ప్లాన్ అంశంలో వచ్చిన వినతులపై ఈ సమావేశంలో చర్చించాం. ఎమ్మెల్యేల నుంచి అందిన వినతుల్లో 90 శాతం పరిష్కరించాం. 6,836 చదరపు కి.మీ పరిధిలో వీఎంఆర్డీఏ విస్తరించి ఉంది. ఈనెల చివరి నాటికి సెమీ రింగురోడ్డు డీపీఆర్ సిద్ధమవుతుంది. భోగాపురం ఎయిర్‌పోర్టుకు ఏడు కనెక్టింగ్ రోడ్లను వీఎంఆర్డీఏ నిర్మిస్తోంది. ఇప్పటికే మూడు పూర్తయ్యాయి. భోగాపురం ఎయిర్‌పోర్టుకు బీచ్ కారిడార్ ప్రతిపాదన ఉంది. రూ.14వేల కోట్లతో తాగునీటి ప్రాజెక్టు వస్తోంది. ఇది పూర్తయితే 95 శాతం ఇళ్లకు తాగునీరు అందుతుందని మంత్రి నారాయణ వివరించారు. మాస్టర్ ప్లాన్ మేరకు విశాఖ పట్టాణాభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తామని పురపాలక శాఖ మంత్రి నారాయణ అన్నారు. ఈ సందర్భంగా మాస్టర్ ప్లాన్‌పై అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. నగరం అభివృద్ధి చెందాలంటే మాస్టర్ ప్లాన్ అవసరమని ఆయన తెలిపారు. ప్రజా ప్రతినిధులు, అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించామమని మంత్రి వెల్లడించారు. 'నగరం అభివృద్ధి చెందాలి అంటే మాస్టర్ ప్లాన్ అవసరం. 6,836 చదరపు కి.మీ పరిధిలో వీఎంఆర్డీఏ ఉంది. 4,387.36 చదరపు కిలోమీటర్ల పరిధిలో మాస్టర్ ప్లాన్ సిద్ధమైంది. మిగిలిన ప్రాంతంలో రానున్న అక్టోబర్ నెలకు మాస్టర్ ప్లాన్ సిద్ధం చేస్తాం. వీఎంఆర్డీఏ మాస్టర్ ప్లాన్‌పై వచ్చిన వినతులపై సమీక్షలో చర్చ జరిపాం. ఎమ్మెల్యేలు తీసుకువచ్చిన వినతులు 90 శాతం పైగా పరిష్కారం చూపాం. 2021లో రూపొందించిన మాస్టర్ ఎ÷-లాన్‌ను రీవిజిట్ చేయాలని ప్రజా ప్రతినిధులు సీఎంను కోరారు. దీనిపై భారీ ఎత్తున అభ్యంతరాలు వచ్చాయి. తొలుత 3720 అభ్యంతరాలు రాగా రెండవసారి 1236 అభ్యంతరాలు వచ్చాయి. సమీక్షకు హాజరుకాని ఎమ్మెల్యేలతో చర్చించి మాస్టర్ ప్లాన్ ప్రకటిస్తాం' అని మంత్రి నారాయణ తెలిపారు. హైదరాబాద్ తరహాలో విశాఖలో సెమి రింగ్ రోడ్డు నిర్మించాలని సీఎం చంద్రబాబు ప్రతిపాదించారు. రాంబిల్లి నుంచి భోగాపురం వరకు 102 కి.మీ మేర సెమి రింగ్ రోడ్డు నిర్మాణం. ఈనెల చివరికి సెమి రింగ్ రోడ్డు డీపీఆర్ సిద్ధం అవుతుంది. అలానే భోగాపురం విమానాశ్రయంకు బీచ్ కారిడార్ ప్రతిపాదన ఉంది. రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీల్లో ఎస్టీపీలు ఏర్పాటు చేస్తున్నాం. ప్రాపర్టీ టాక్స్ విషయంలో పాత విధానాన్ని కొనసాగిస్తున్నాం' అని మంత్రి నారాయణ వెల్లడించారు.మరో మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ విశాఖ ఎకనామిక్ కారిడార్ ఆధారంగా సమీక్ష సమావేశం జరిగిందని చెప్పారు. ఉత్తరాంధ్ర ప్రత్యేక అభివృద్ధి జోన్‌గా మారుతోందన్నారు.

# ఎట్టకేలకు తమిళనాడు ఉత్కంఠకు తెర

మొదటిపేజీ తరువాయి

గత నాలుగు రోజుల ఉత్కంఠకు తెరదించుతూ శనివారం గవర్నర్ గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ ఆర్లేకర్ ప్రకటన చేశారు. అంతకుముందు విజయ్ తన అనుచరులతో కసలి గవర్నర్ను కలిసి చర్చించారు. తనకు మద్దతు ఇస్తున్న పార్టీల లేఖలను అందించారు. దీంతో సంతృప్తి చెందిన గవర్నర్ జోసెఫ్ విజయ్‌ను సిఎంగా నియమిస్తూ లేఖలను అందించారు. దాదాపు గంటా నలభై నిముషాలు వీరి భేటీ జరిగింది. అసెంబ్లీ ఎన్నికల ఫలితాల తర్వాత కీలక మలుపులు తిరిగిన అత్యధిక స్థానాలు గెలిచిన విజయ్ నేతృత్వంలోని టీవీకేకు కాంగ్రెస్, వామపక్షాలు, వీసీకే, ఐయూఎంఎల్ మద్దతు తెలపడంతో ప్రభుత్వం ఏర్పాటుకు గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్ లైన్ క్లియర్ చేశారు. ఈ మేరకు తమిళనాడు ముఖ్యమంత్రిగా విజయ్‌ను నియమిస్తూ లోక్‌భవన్ ఓ ప్రకటన విడుదల చేసింది. శనివారం గవర్నర్‌ను కలిసి తమకు మద్దతిచ్చిన పార్టీల లేఖలను అందజేసి ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించాలని విజయ్ కోరారు. మెజార్టీ మార్క్ (118)కు చేరుకోవడంతో గవర్నర్ సమ్మతించారు. ఈ నేపథ్యంలో ఆదివారం ఉదయం 10 గంటలకు చెన్నైలోని నెహ్రూ స్టేడియం వేదికగా టీవీకే చీఫ్ విజయ్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. మే 13వ తేదీలోగా బల నిరూపణ చేసుకోవాలని సూచించారు. దీంతో ఇక తమిళనాడులో విజయ్ సారథ్యంలోని టీవీకే ప్రభుత్వం ఈనెల 10న కొలువు తీరనుంది. గవర్నర్ అపాయిమెంట్ ఇవ్వడంతో శనివారం సాయంత్ర లోక్‌భవన్‌లో ఆయనను విజయ్ కలుసుకున్నారు. టీవీకేకు మద్దతిస్తున్న కాంగ్రెస్, సీపీఎం, సీపీఐ, వీసీకే, ఐయూఎంఎల్ నేతలు కూడా విజయ్ వెంట గవర్నర్‌ను కలిశారు. ఎమ్మెల్యేల మద్దతు లేఖలను విజయ్ గవర్నర్‌కు అందజేశారు. ప్రభుత్వం ఏర్పాటుకు అనుమతించాలని కోరారు. ఇందుకు గవర్నర్ సమ్మతించారు. చెన్నైలోని నెహ్రూ స్టేడియంలో ప్రమాణస్వీకార కార్యక్రమం ఏర్పాటు చేశారు. విజయ్‌తో పాటు 9 మంది మంత్రులుగా ప్రమాణస్వీకారం చేసే అవకాశం ఉందని తెలుస్తోంది. తదుపరి మంత్రి వర్గ విస్తరణలో భాగస్వామ్య పార్టీలకు అవకాశం కల్పిస్తారని తెలుస్తోంది. ఈనెల 4న వెలువడిన ఫలితాల్లో విజయ్ టీవీకే 108 సీట్లతో ఏకైక పెద్దపార్టీగా నిలిచింది. అయితే ప్రభుత్వం ఏర్పాటుకు అవసరమైన 118 మంది ఎమ్మెల్యేల సంఖ్యా బలం లేకపోవడంతో ప్రభుత్వం ఏర్పాటుకు సంబంధించిన గవర్నర్ మూడుసార్లు విజయ్‌కు అనుమతి నిరాకరించారు. ఈనెల 10వ తేదీతో గవర్నర్ ఇచ్చిన గడువు ముగియనుండటంతో ఉత్కంఠ కొనసాగుతూ వచ్చింది. రెండు చోట్ల నెగ్గిన విజయ్ ఒకచోట వదులుకోవాల్సి ఉండటంతో టీవీకే బలం 107కు చేరింది. కాంగ్రెస్ పార్టీ నుంచి ఐదుగురు ఎమ్మెల్యేలు, వామపక్షాల నుంచి నలుగురు ఎమ్మెల్యేలు మద్దతు ఇవ్వడంతో అది 116కు చేరింది. అయితే మరో ఇద్దరు ఎమ్మెల్యేల మద్దతుపై సస్పెన్స్ కొనసాగుతూ వచ్చింది. ఎట్టకేలకు ఇద్దరు ఎమ్మెల్యేలున్న వీసీకే బేషరుతుగా టీవీకేకు మద్దతు తెలిపింది. దీంతో పూర్తి సంఖ్యాబలం చేకూరిన విజయ్ నాలుగోసారి గవర్నర్ అపాయింట్‌మెంట్ కోరారు. అయితే అప్పుడు కూడా సస్పెన్స్ కొనసాగింది. కేరళ పర్యటన ఉండటంతో గవర్నర్ అందుబాటులో లేరని చెప్పిన లోక్‌భవనన్ వర్గాలు ఆ తర్వాత కొద్దిసేపటికే గవర్నర్ పర్యటన రద్దయిందంటూ ఆపాయింట్‌మెంట్ ఖరారు చేసింది. దీంతో నాలుగోసారి గవర్నర్‌ను కలిసిన విజయ్ పూర్తి సంఖ్యాబలాన్ని గవర్నర్ ముందుంచారు. దీంతో ప్రభుత్వం ఏర్పాటుకు లైన్ క్లియర్ అయింది. ప్రభుత్వ ఏర్పాటులో టీవీకేకు మద్దతు ఇస్తున్న వీసీకే.. క్యాబినెట్ బెర్తలు మాత్రం వద్దని చెప్పింది. 'మేం ప్రభుత్వంలో చేరబోం. వెలుపలి నుంచే మద్దతు ఇస్తాం. భవిష్యత్‌లో ప్రభుత్వంలో భాగం అవుతామా లేదా..? అన్నది చెప్పలేం. రాష్ట్రపతి పాలనను నివారించేందుకు, ప్రజల తీర్పును నెరవేరేలా చేసేందుకు ప్రభుత్వ ఏర్పాటులో భాగం అవుతున్నాం' అని వీసీకే చీఫ్ తిరుమావళవన్ మీడియాకు వెల్లడించారు. తాము ఇప్పటికీ డీఎంకే నేతృత్వంలోని కూటమిలోనే ఉన్నామని వీసీకే, ఐయూఎంఎల్ వెల్లడించడం గమనార్హం. ఇప్పటికే వామపక్షాలు కూడా క్యాబినెట్ పదవులు వద్దని చెప్పిన విషయం తెలిసిందే. ప్రస్తుత పరిణామాల నేపథ్యంలో చెన్నై సమీపంలో టీవీకే ఎమ్మెల్యేలు ఉంటున్న రిసార్ట్ బయట భద్రతను భారీగా పెంచారు. ప్రస్తుతం విజయ్‌కు మద్దతు ఇస్తున్న సభ్యుల సంఖ్య 120కి చేరింది.పార్టీల వారీగా సంఖ్యాబలం ఇలా ఉన్నాయి. టీవీకే : 107, కాంగ్రెస్ : 5, సీపీఐ : 2, సీపీఎం : 2, వీసీకే : 2, ఐయూఎంఎల్: 2 ఉన్నాయి.

## కేరళంపై కాంగ్రెస్ మల్లగుల్లాలు
## సిఎం ఎవరనేదానిపై తేల్చుకోలేని పార్టీ

**- నేడు స్పష్టత వచ్చే అవకాశం ఉందన్న పార్టీ నేతలు**

తమిళనాట ముఖ్యమంత్రి పదవిపై ఏర్పడిన సందిగ్ధత వీడడంతో ఇప్పుడు అందరి దృష్టి పొరుగు రాష్ట్రం కేరళపై పడింది. ఫలితాలు వెలువడి ఐదు రోజులు గడుస్తున్నా.. సీఎం ఎవరనే దానిపై ఇంకా స్పష్టతరాలేదు. సీఎం ఎంపికపై దిల్లీలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అధ్యక్షతన సమావేశం జరిగినప్పటికీ.. సీఎం పేరును మాత్రం వెల్లడించలేదు. దీంతో ఆదివారం దీనిపై స్పష్టత వచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. కేరళ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్ విజయఢంకా మోగించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో పర్యటించిన ఏఐసీసీ పరిశీలకులు ముకుల్ వాస్నిక్, అజయ్ మాకెన్ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు శుక్రవారం నివేదిక సమర్పించారు. ఈ క్రమంలోనే శనివారం సాయంత్రం 4 గంటలకు ఖర్గే నివాసంలో కీలక సమావేశం నిర్వహించారు. ఈ భేటీకి రాహుల్ గాంధీ, కేపీసీసీ అధ్యక్షుడు సన్నీ జోసెఫ్, సీఎం పదవి రేసులో ఉన్న వీడీ సతీషన్, కేసీ వేణుగోపాల్, రమేశ్ చెన్నితల హాజరయ్యారు. కీలక సమావేశం ముగిసిన అనంతరం ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి దీపాదాస్ మున్షీ మీడియాతో మాట్లాడారు. సీఎం అభ్యర్థి ఎవరనే దానిపై ఇంకా చర్చలు కొనసాగుతున్నాయని చెప్పారు. ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదని, పార్టీ కార్యకర్తలు, మద్దతుదారులు సంయమనం పాటించాలని కోరారు. నాయకత్వ ఎంపికపై అధిష్ఠానం సమష్టిగా నిర్ణయం తీసుకుంటుందన్నారు. మరోవైపు సీఎం ఎవరనేది ప్రకటించే ముందు మరోసారి చర్చించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

## క్లాస్‌లో డెమో ఇస్తూ కుప్పకూలిన టీచర్
## గెండెపోటుతో మృతి చెందినట్లు గుర్తింపు

జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. క్లాస్ రూమ్ లో డెమో ఇస్తూ గుండెపోటుతో కుప్పకూలాడు ఓ ఉపాధ్యాయుడు. శనివారం జరిగిన ఈ ఘటనకు సంబంధించి వివరాలిలా ఉన్నాయి.. ఖమ్మం జిల్లా మధిరలో చోటు చేసుకుంది ఈ విషాద ఘటన. జిల్లాలోని మధిర పట్టణం రెండోవార్డు ఎంఎ÷-లాయిన్ కాలనీకి చెందిన ఇంగ్లీష్ ఉపాధ్యాయుడు గారపాటి జయరాజ్ ఖమ్మంలోని మమతా రోడ్ లో ఉన్న శ్రీ చైతన్య ఒలంపియాడ్ స్కూల్ లో వర్క్ షాప్ కి హాజరయ్యాడు. వర్క్ షాప్ లో భాగంగా క్లాస్ రూమ్ లో డెమో ఇస్తుండగా గుండెపోటుతో కుప్పకూలాడు జయరాజ్. డెమో ఇస్తున్న జయరాజ్ ఒక్కసారిగా కుప్పకూలడంతో అతనిని హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు సహ ఉపాధ్యాయులు. అయితే.. అప్పటికే జయరాజ్ మరణించినట్లు తెలిపారు డాక్టర్లు. జయరాజ్ డెమో ఇస్తూ కుప్పకూలిన దృశ్యాలు సీసీ కెమెరాలో రికార్డ్ అయ్యాయి. జయరాజ్ మరణంతో అతని కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయింది. అప్పటిదాకా హుషారుగా పాఠం చెబుతున్న జయరాజ్ ఒక్కసారిగా కుప్పకూలడం జీర్ణించుకోలేక పోతున్నామని అంటున్నారు తోటి ఉపాధ్యాయులు. ఈ ఘటనతో మధిర పట్టణంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## ఎపిలో పలువురు ఐఎఎస్‌ల బదిలీలు

ఆంధ్రప్రదేశ్‌లో పలువురు ఐఏఎస్ అధికారులు బదిలీ అయ్యారు. ఐఏఎస్ అధికారుల బదిలీలు, అదనపు బాధ్యతలపై శనివారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా ఉన్న శశి భూషణ్ కుమార్‌కు జలవనరుల శాఖ బాధ్యతలు అప్పగించింది. జలవనరుల శాఖ స్పెషల్ సీఎస్, ఫుల్ అడిషనల్ ఛార్జ్ బాధ్యతల నుంచి సీఎస్ సాయి ప్రసాద్‌కు ప్రభుత్వం రిలీఫ్ ఇచ్చింది. పర్యావరణ, అటవీ శాఖ ప్రధాన కార్యదర్శి కాంతిలాల్ దండేకు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించింది. ఈ ఉత్తర్వులు వెంటనే అమలులోకి వస్తాయని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ మేరకు జీఓ ఆర్టీ నెంబర్ 918ను సీఎస్ జి.సాయి ప్రసాద్ జారీ చేశారు.

## ఎలుకల మందుతాగి డ్రైవింగ్ ప్రమాదానికి గుర్రైన ఆటో డ్రైవర్

జిల్లాలోని చౌటకూర్ వద్ద జాతీయ రహదారి 161పై శనివారం రోడ్డు ప్రమాదం చోటు జరిగింది. కుటుంబ కలహాల నేపథ్యంలో ఓ వ్యక్తి ఎలుకల మందు తాగి ఆటో నడపడం.. ప్రమాదానికి దారితీసింది. మందు ప్రభావంతో ఆటోను కంట్రోల్ చేయలేక రోడ్డు పక్కన ఆరబోసిన వరి కుప్పలను ఢీకొట్టడంతో వాహనం బోల్తా పడింది. సదరు ఆటో డ్రైవర్ గత కొంతకాలంగా కుటుంబ సమస్యలతో బాధపడుతున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే మనస్తాపానికి గుర్రైన అతను ఆత్మహత్య చేసుకోవాలని నిర్ణయించుకొని, ఎలుకల మందు తాగి ఆటో నడిపాడు. ఆటో చౌటకూర్ శివారులోకి రాగానే డ్రైవర్ అస్వస్థతకు గురవడంతో వాహనం నియంత్రణ కోల్పోయింది. రోడ్డుపైనే ఉన్న వరి కుప్పలపైకి దూసుకెళ్లడంతో బోల్తా పడింది. ఈ ప్రమాదంలో అతడికి తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే అక్కడికి చేరుకుని డ్రైవర్‌ను బయటకు తీశారు. అతని వద్ద ఉన్న కాగితాలను పరిశీలించగా, తన ఆత్మహత్యాయత్నానికి కారణమైన కొందరు వ్యక్తుల పేర్లను అందులో రాసి ఉన్నట్లు గుర్తించారు. బాధితుడి పరిస్థితి ఆందోళనకరంగా ఉండటంతో వెంటనే చికిత్స నిమిత్తం సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న పుల్కల్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేశారు. ఆత్మహత్యకు గల కారణాలు, ఆ లేఖలో ఉన్న వ్యక్తుల వివరాలపై విచారణ చేస్తున్నారు.

## జాతీయ రహదారిపై మినీ ట్రక్కు బోల్తా.. ఒకరి మృతి..

నెల్లూరు జిల్లాలో శనివారం రోడ్డు ప్రమాదం సంభవించింది. మర్రిపాడు మండలం చుంచులూరు సమీపంలోని 565వ నంబర్ జాతీయ రహదారిపై ప్రయాణిస్తున్న మినీ ట్రక్కు.. ప్రమాదవశాత్తు బోల్తా పడింది. ఈ దుర్ఘటనలో ఒకరు అక్కడికక్కడే మృతి చెందగా.. మరో పదిమంది ప్రయాణికులు తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టి, క్షతగాత్రులను చికిత్స నిమిత్తం 108 అంబులెన్స్‌లో స్థానిక ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## చంద్రబాబు, పవన్ నివాసాలకు మోడీ

ప్రధాని నరేంద్ర మోదీ ఆదివారం హైదరాబాద్‌లో పర్యటించనున్నారు. పర్యటనలో భాగంగా నగరంలోని ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ నివాసాలకు ప్రధాని వెళ్లే అవకాశముంది. ఇప్పటికే చంద్రబాబు, పవన్ నివాస మార్గాల్లో భద్రతా సిబ్బంది ప్రధాని కాన్వాయ్ ట్రయల్ రన్ నిర్వహించారు. పవన్ కళ్యాణం ముక్కు సర్జరీతో రెస్ట్ తీసుకుంటున్నారు. చంద్రబాబు శనివారం బెంగాల్ సిఎం సువేందు అధికారి ప్రమాణానికి కూడా హాజరయ్యారు.

## నిజామాబాద్ జిల్లాలో రోడ్డు ప్రమాదం..

నిజామాబాద్ జిల్లా వర్ని మండల కేంద్రంలో తృటిలో పెద్ద ప్రమాదం తప్పింది. ఓ ఇసుక లారీ.. ఆర్టీసీ బస్సును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బస్సులో ప్రయాణిస్తున్న సుమారు 15 మంది ప్రయాణికులకు గాయాలయ్యాయి. క్షతగాత్రులను వెంటనే స్థానిక ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. అదృష్టవశాత్తూ ఎటువంటి ప్రాణనష్టం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. పోలీసులు ఘటనపై విచారణ చేస్తున్నారు.

# శ్రీవారి శాశ్వత నిత్యాన్నదానానికి విరాళం.

జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా మే 9 ద్వారకాతిరుమల ప్రతినిధి.

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకా తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి శాశ్వత నిత్యాన్నదాన పథకానికి శనివారం విశాఖపట్నం వాస్తవ్యులు వేపాడ సత్యనారాయణ దంపతులు రూ.1,05,116/- విరాళాన్ని ఆలయ కార్యాలయంలో జమ చేశారు. దేవస్థానం సూపరింటెండెంట్ ఐవి రామారావు దాతలను అభినందించి, స్వామివారి ప్రసాదాలను, నిత్యాన్నదాన బ్రాండ్ పత్రాన్ని అందజేశారు



దాతకు బాండును అందజేస్తున్న సూపర్నెంట్ ఐవి రామారావు.

# కోట అంజన్న స్వామికి విశేష పూజలు.





- సుందరంగా స్వామివారికి రకరకాల పుష్పాలంకరణ.
- భక్తాదులకు తీర్థ ప్రసాదాలు, అన్నదానం పంచిపెట్టారు.

కుందుర్పి మే, 9, జనసముద్రం న్యూస్ :

మండల కేంద్రమైన కుందుర్పి లో శనివారం రోజున కోట అంజన్న స్వామికి ఘనంగా పూజలు నిర్వహించారు. తొలత పూజారి లక్ష్మీకాంత్ ఆధ్వర్యంలో ప్రతి శనివారం రోజున కోట అంజన్న స్వామి వారికి ఆకు పూజ, కుంకుమార్చన, దీపారాధన చేశారు. ప్రతి శనివారం రోజున కోట అంజన్న స్వామికి, అల్లాపురం ఆంజనేయ స్వామి, అలుకూరు ఆంజనేయస్వామి, కసాపురం ఆంజనేయస్వామి, వడ్డే పాలెం ఆంజనేయ స్వామి వారికి ప్రతి శనివారం రోజున స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అనంతరం భక్తాదులు భక్తిశ్రద్ధలతో నియమనిష్టితో భక్తి భావంతో భజనలు చేసి భక్తాదులు మా పంట పొలాలలో ఏ ఆటంకం కలగకుండా పంటలు బాగా పండాలని, మా కుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలతో చల్లగా ఉండాలని స్వామి వారి అనుగ్రహం పొందారు. ఈ కార్యక్రమంలో పూజారి లక్ష్మీకాంత్, భక్తాదులు తదితరులు పాల్గొన్నారు.

# ద్వారకాతిరుమలలో హోంగార్డు నిజాయితీ.. భక్తురాలికి అందజేసిన నగదు పర్సు.

జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా మే 9 ద్వారకాతిరుమల ప్రతినిధి.

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారి సన్నిధిలో ఒక హోంగార్డు తన నిజాయితీని చాటుకున్నారు. ఆలయ ప్రాంగణంలో భక్తురాలు పోగొట్టుకున్న నగదు పర్సును వెతికి పట్టుకుని, ఆమెకు సురక్షితంగా అందజేశారు.

శనివారం స్వామివారి దర్శనార్థం విచ్చేసిన ఒక మహిళా భక్తురాలు ఆలయ పరిసరాల్లో తన నగదు పర్సును పొరపాటున పోగొట్టుకున్నారు. అందులో నగదుతో పాటు ముఖ్యమైన గుర్తింపు కార్డులు ఉన్నాయి. పర్సు కనిపించకపోవడంతో ఆందోళన చెందుతున్న సదరు భక్తురాలికి, అక్కడ విధుల్లో ఉన్న హోంగార్డు భరోసా కల్పించారు. పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించిన హోంగార్డు, పర్సును గుర్తించి వెంటనే ఉన్నతాధికారుల సమక్షంలో దానిని భక్తురాలికి అప్పగించారు. పర్సులోని నగదు, ఇతర వస్తువులన్నీ భద్రంగా ఉండటంతో సదరు మహిళా భక్తురాలు సంతోషం వ్యక్తం చేస్తూ హోంగార్డుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కర్తవ్య నిర్వహణలో అంకితభావంతో పాటు నిజాయితీని ప్రదర్శించిన హోంగార్డును ఆలయ అధికారులు, తోటి సిబ్బంది మరియు స్థానికులు అభినందించారు. క్షేత్రానికి వచ్చే భక్తుల భద్రతతో పాటు వారి వస్తువుల పట్ల కూడా అప్రమత్తంగా వ్యవహరించడం పట్ల సర్వత్రా ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి.



భక్తురాలికి నగదు పర్స్ అందజేస్తున్న హోంగార్డు.

# శ్రీవారి శాశ్వత నిత్యాన్నదానానికి విరాళం.



దాతకు బాండును అందజేస్తున్న సూపర్నెంట్ కె.కిషోర్.

జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా మే 9 ద్వారకాతిరుమల ప్రతినిధి.

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకా తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి శాశ్వత నిత్యాన్నదాన పథకానికి శనివారం చాగల్లు వాస్తవ్యులు సింగంశెట్టి నారాయణమూర్తి దంపతులు రూ.1,01,116/- విరాళాన్ని అన్నదాన కార్యాలయంలో జమ చేశారు. దేవస్థానం సూపరింటెండెంట్ కె కిషోర్ దాతలను అభినందించి, స్వామివారి ప్రసాదాలను, నిత్యాన్నదాన బ్రాండ్ పత్రాన్ని అందజేశారు

# ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కూటమి ప్రభుత్వం

-వడ్డెరలకు క్వారీలలో 33 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ ప్రభుత్వం జీవో విడుదల

-ధన్యవాదాలు తెలియజేసిన వడ్డెర కుల బంధువులు

జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల, మే 9 :

ఆంధ్రప్రదేశ్ వడ్డెర కులస్తులపై అభిమానంతో ఏపీ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వడ్డెర్లకు క్వారీలలో 33% రిజర్వేషన్ కల్పిస్తూ జీవో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కి, నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు శ్రీ లావు శ్రీ కృష్ణ దేవరాయలు కి, మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి కి, బీసీ సంక్షేమ శాఖా మంత్రి సవతమ్మ కి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వడ్డెర సంక్షేమ కార్పొరేషన్ ఛైర్మన్ మల్లెల ఈశ్వరరావు కి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వడ్డెర సంక్షేమ కార్పొరేషన్ డైరెక్టర్ మరియు మాచర్ల పట్టణ టిడిపి అధ్యక్షులు కొమెర దుర్గారావు, మాచర్ల చెన్న కేశవ స్వామి ఆలయ ఛైర్మన్ కొమెర అనంతరాములు,

మాజీ కౌన్సిలర్ దేరంగులు చెన్నకేశవులు, ఉప్పుతోళ్ళ ఏడుకొండలు, మంజుల అంజి, మంజుల వెంకటేశ్వర్లు, మాచర్ల నియోజకవర్గ తెలుగు యువత అధికార ప్రతినిధి చల్లా రాజారత్నం, చల్లా సాంబ, బత్తుల దుర్గారావు, మంజుల వెంకయ్య మరియు పలువురు వడ్డెర కుల బంధువులు ధన్యవాదాలు తెలిపారు.





# నాగిరెడ్డిగూడెంలో (200) లీటర్ల పులిసిన బెల్లపు ఊటను ధ్వంసం

జన సముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి మే09

డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రోహిబిషన్ ఎక్సైజ్ ఏలూరు శ్రీమతి .శ్రీలత మేడం, రైడ్ షెడ్యూల్ లో భాగంగా జంగారెడ్డిగూడెం అస్పటల్ సుస్మిత రామనాధన్ , అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ప్రోహిబిషన్ ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ ఏలూరు . కె.వి.యన్.ప్రభు కుమార్ , డీపీయో ఏలూరు జిల్లా శ్రీ.ఆవులయ్య మరియు అసిస్టెంట్ ఎక్సైజ్ సూపర్డెంట్ ఆఫ్ ప్రోహిబిషన్ ఎక్సైజ్శ్రీ.పాండురంగరావు ఆధ్వర్యంలోచింతలపూడి స్టేషన్ సి. ఐ. శ్రీ పి. అశోక్ ,ESTF సి. ఐ. శ్రీమతి. ఆర్. సత్యవతి , ENFTసి ఐ శ్రీ. బోగేశ్వరరావు మరియు పోలీస్ సి.ఐ. క్రాంతి కుమార్ మరియు పోలీస్ ఎస్. ఐ సతీష్ కుమార్ , ధర్మాజీగూడెం పోలీస్ ఎస్. ఐ మరియు సిబ్బంది కలిసి ఎక్సైజ్ నేరముల కొరకు నవోదయం 2.0 కార్డన్ సెర్చ్ లో భాగంగా డ్రోన్ ఉపయోగించి చింతలపూడి మండలంలో గల నాగిరెడ్డిగూడెం గ్రామంలో ఎక్సైజ్ అధికారులు మరియు పోలీస్ వారు సంయుక్తంగా ప్రతి ఇంటిని సోదాలు చేసినారు. తదుపరి నాగిరెడ్డిగూడెం గ్రామంలో గల అటవీ ప్రాంతంలో నాటు సారాయి తయారీకి సిద్ధంగా ఉంచిన సుమారు (200) లీటర్ల పులిసిన బెల్లపు ఊటను గుర్తించి ధ్వంసం చేయడం జరిగింది. తదుపరి విచారణ కోసం VRO ఆధ్వర్యంలో ధర్యాప్తు చేస్తున్నారు అలాగే జంగారెడ్డిగూడెం ాూాా సుస్మిత రామనాధన్ , అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ ప్రోహిబిషన్ ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ ఏలూరు కె. వి. ఎన్. ప్రభుకుమార్ మరియు ఏలూరు, ఆవులయ్య మరియు ఎస్ పాండురంగరావు నాటు సారాయి అనార్థాల గురించి నాగిరెడ్డిగూడెం ప్రజలకు అవగాహనా కల్పించినారు.



అలాగే నెంబర్ ప్లేట్ లేని మోటార్ సైకిల్ వాహనాలను పోలీస్ శాఖ స్వాధీనపరుచుకున్నారు

ఈ దాడుల లో స్థానిక చింతలపూడి ఎక్సైజ్ స్టేషన్ ఎస్.ఐ లు అబ్దుల్ ఖలీల్ , జె. జగ్గారావు మరియు సిబ్బంది పాల్గొన్నారని ఎక్సైజ్ సి. ఐ.పి.అశోక్ తెలిపినారు.

# మండాది వీరబ్రహ్మేందుడికి ఆధ్యాత్మిక వైభవం..!

## రూ. 12 కోట్లతో పురాతన ఆలయాలకు పునర్వైభవం..!

జనసముద్రం న్యూస్ పల్నాడు జిల్లా ప్రతినిధి మే 09

మండల పరిధిలోని మండాది గ్రామంలో కొలువుదీరిన శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి పురాతన ఆలయం పునర్నిర్మాణానికి కూటమి ప్రభుత్వం శనివారం నిధులు కేటాయిస్తూ ఉత్తర్వులను జారీ చేసింది. దాదాపు రూ. 1 కోటి అంచనావ్యయంతో స్వామి దేవస్థాన పునర్నిర్మాణానికి ప్రతిపాదనలు చేయగా.., రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ ప్రత్యేక నిధి జ.+.ఖీ ద్వారా రూ. 66 లక్షల 67 వేలను మంజూరు చేస్తూ కమిషనర్ కార్యాలయం ఉత్తర్వులు జారీ చేయగా.., గ్రామ పెద్దలు, దాతల సహకారంతో దేవస్థానం తరఫున రూ.33 లక్షల 33 వేలను మ్యాచింగ్ కాంట్రిబ్యూషన్ కింద జమ చేయనున్నారు. అలా మ్యాచింగ్ కాంట్రిబ్యూషన్ను జమ చేసిన అనంతరం పరిపాలనా, సాంకేతిక అనుమతులు పొందిన తర్వాత టెండర్ ప్రక్రియ చేపట్టనున్నట్లు ఎండోమెంట్ శాఖ ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది. గతంలో ఎన్నడు లేని విధంగా మాచర్ల నియోజకవర్గం పరిధిలో సర్వేగంగా జరుగుతున్న అభివృద్ధిని ప్రజలు చూస్తున్నారు. అలానే పురాతన ఆలయాల పునర్వైభవానికి పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, పాటుపడుతున్నఎమ్మెల్యేజూలకరి బ్రహ్మానందరెడ్డి కిప్రజలుకృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.



**పురాతన ఆలయాలకు పునర్వైభవం..!**

నియోజకవర్గ పరిధిలో పలు పురాతన ఆలయాలకు ఇప్పటికే రూ. 10 కోట్లకు పైగా సీజీఎఫ్ ఫండ్ ను నిధులను కేటాయించింది కూటమి ప్రభుత్వం. అతి పురాతన ఆలయాలైన రెంటచింతల మండలం, సత్రశాల శ్రీ గంగాభ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి వారి దేవస్థానానికి రూ. 5 కోట్లు, రెంటాల శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారి ఆలయానికి రూ. 2.20 కోట్లు, కారంపూడి మండలం, సింగరుట్ల శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి ఆలయానికి రూ.2 కోట్లు, వెల్దుర్తి మండలం, శిరిగిరిపాడు గ్రామంలో శ్రీ గంగా పార్వతీ సమేత భవాని శంకర స్వామి వారి ఆలయానికి రూ. 1.80 కోట్లతో పునర్నిర్మాణాలకు నిధులను కేటాయింపులు జరిగిన సంగతి విదితమే.



# రామరాజు ఆధ్వర్యంలో పలు సమస్యలపై చర్చ

నరసాపురం మే 9 జనసముద్రం పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి ధనుంజయ్

నరసాపురం నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ పొత్తూరి రామరాజు కార్యాలయంలో, ఆయన ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మాజీ శాసన మండలి చైర్మన్, రాష్ట్ర మైనారిటీ వ్యవహారాల సలహాదారు, పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీ ఎం.ఎ. షరీఫ్ హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రజలు ఎదుర్కొంటున్న పలు కీలక సమస్యలను ప్రస్తావించారు. ముఖ్యంగా డంపింగ్ యార్డ్ సమస్య కారణంగా పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రత లోపించడం, దుర్వాసనలు రావడం, ఆరోగ్య సమస్యలు తలెత్తే పరిస్థితులు ఉన్నాయని పేర్కొన్నారు. ఈ సమస్యను త్వరితగతిన పరిష్కరించేందుకు సంబంధిత ఉన్నతాధికారులతో సమావేశమై తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అలాగే కొన్ని ప్రాంతాల్లో మంచినీటి సరఫరా సక్రమంగా లేకపోవడం, తాగునీటి కొరతతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ఈ సమస్యపై ప్రత్యేక దృష్టి సారించి, నియమితంగా నీటి సరఫరా జరిగేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అదేవిధంగా స్ట్రీట్ లైటింగ్ సరిగా లేకపోవడం వల్ల రాత్రి వేళల్లో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, భద్రతా పరమైన సమస్యలు కూడా ఏర్పడుతున్నాయని సూచించారు. వీటిని దశలవారీగా పరిష్కరించేందుకు చర్యలు చేపడతామని వెల్లడించారు. అదేవిధంగా రాబోయే మినీ మహానాడు కార్యక్రమం నిర్వహణపై విస్తృతంగాచర్చించారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేయాలని, ప్రతి స్థాయిలో బాధ్యతలు కేటాయించి క్రమబద్ధంగా ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు. మహానాడును పార్టీ బలోపేతానికి ఒక ముఖ్య వేదికగా ఉపయోగించుకోవాలని ఆయన దిశానిర్దేశం చేశారు.





# రైతులకు అండగా ప్రభుత్వం: రామవరప్పాడు ఆర్బీకేను సందర్శించిన మంత్రి నాదెండ్ల మనోహర్.

విజయవాడ: జన సముద్రం ప్రతినిధి సురేష్

ఆంధ్రప్రదేశ్ ఆహార పౌర సరఫరాలు మరియు వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ శనివారం రామవరప్పాడు లోని రైతు భరోసా కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన క్షేత్రస్థాయిలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను నిశితంగా పరిశీలించి, అక్కడ ఉన్న రైతులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ధాన్యం విక్రయించే సమయంలో రైతులు ఎదుర్కొంటున్న కష్టనష్టాలను, మద్దతు ధర పట్ల ఉన్న అపోహలను మరియు రవాణా ఇబ్బందులను ఆయన స్వయంగా అడిగి తెలుసుకుని, వారికి తగిన సలహాలు మరియు సూచనలు చేశారు. ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని, ప్రతి గింజను మద్దతు ధరకే కొనుగోలు చేసేలా చర్యలు తీసుకుంటామని ఆయన రైతులకు భరోసా ఇచ్చారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, ఆంధ్రప్రదేశ్ ఆర్ అండ్ బి డైరెక్టర్ గరికపాటి శివ, ప్రముఖ నాయకులు కాట్రగడ్డ రాంబాబు, మేకల స్వాతి, మల్లా సాంబయ్య మరియు సొసైటీ కమిటీ సభ్యులు, కూటమి నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. క్షేత్రస్థాయిలో రైతుల అవసరాలను గుర్తించి, వారికి తక్షణ పరిష్కారాలు చూపడమే లక్ష్యంగా ఈ పర్యటన కొనసాగింది. మంత్రి వెంట ఉన్న నాయకులు మరియు అధికారులు ధాన్య సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. రైతుల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని ఈ సందర్భంగా నాయకులు స్పష్టం చేశారు.





# ఈసెట్ రాష్ట్రస్థాయిలో గుడ్లవల్లేరు పాలిటెక్నిక్‌కు ర్యాంకుల పంట...

## 20లోపు 11ర్యాంకులు, 100లోపు 78రాష్ట్ర స్థాయి ర్యాంకులతో మెరిసిన గుడ్లవల్లేరు విద్యార్థులు

**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. మే.09.**


ఇంజినీరింగ్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్(ఈసెట్) 2026లో గుడ్లవల్లేరు ఏఏఎన్ఎమ్ అండ్ వీవీఆర్ఎస్ఆర్పాలిటెక్నిక్ విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ర్యాంకుల పంట పండించారు. ఈ విషయాన్ని శనివారం ఆ కాలేజీ ప్రిన్సిపాల్ ఎన్.రాజశేఖర్ విలేకరులకు తెలిపారు. 20లోపు 11 ర్యాంకులు, 100లోపు 78రాష్ట్ర స్థాయి ర్యాంకులను తమ విద్యార్థులు సాధించారని చెప్పారు. ఈసెట్ 2026 అనేది పాలిటెక్నిక్ డిప్లొమా మరియు బి.ఎస్సి (గణితం) విద్యార్థులకు ఇంజినీరింగ్ కోర్సుల్లో లాటరల్ ఎంట్రీ ద్వారా బి.టెక్/బి.ఇ రెండో సంవత్సరంలో ప్రవేశాల కోసం నిర్వహించే ఈ పరీక్షను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఆధ్వర్యంలో నిర్వహించారని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా వేలాది మంది విద్యార్థులు పాల్గొనగా, గుడ్లవల్లేరు పాలిటెక్నిక్ విద్యార్థులు అత్యుత్తమ ర్యాంకులు సాధించి కళాశాల ప్రతిష్టను మరింత పెంచారని తెలిపారు. ఈసెట్ 2026 పరీక్షల్లో గుడ్లవల్లేరు పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు విశిష్ట ప్రతిభ కనబరచి, రాష్ట్ర స్థాయిలో టాప్ ర్యాంకులు 20 లోపు 11 (2, 5, 8, 11, 12, 14, 15, 17, 17, 19, 20) ర్యాంకులు మరియు 100 లోపు 78 ర్యాంకులు సాధించి కళాశాలకు గౌరవం తీసుకొచ్చారని పేర్కొన్నారు. ర్యాంకులు సాధించిన వారిలో ఓ లిఖిత రాష్ట్ర స్థాయిలో 2వ ర్యాంకు, ఎన్. శ్రీకర్ 5వ ర్యాంకు, బి. రామ్‌చందు 8వ ర్యాంకు సాధించి రాష్ట్ర టాప్10లో నిలవగా, కంప్యూటర్ నుండి 44, ఈ. సి. ఈ 15, మెకానికల్ 9, సివిల్ 5 గురు, ఏ. ఐం .ఎల్ 3 గురు మరియు ఎలక్ట్రికల్ నుండి 02 విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో ర్యాంకులు సాధించారని చెప్పారు.






గుడ్లవల్లేరు పాలిటెక్నిక్‌కు గర్వకారణం...

"ఈసెట్ 2026లో మా గుడ్లవల్లేరు పాలిటెక్నిక్ విద్యార్థులు సాధించిన ఈ అత్యున్నత ర్యాంకులు తమ కళాశాలకు ఎంతో గర్వకారణమని ప్రిన్సిపాల్ రాజశేఖర్ చెప్పారు. రాష్ట్ర స్థాయిలో టాప్ ర్యాంకులు సాధించడం విద్యార్థుల కషి, అధ్యాపకుల అంకితభావం మరియు తల్లిదండ్రుల సహకారానికి నిదర్శనం అని కొనియాడారు. అదే విధంగా రాష్ట్రస్థాయి 2వ ర్యాంకు సాధించిన ఓ లిఖిత, 5వ ర్యాంకు సాధించిన ఎన్. శ్రీకర్, 8వ ర్యాంకు సాధించిన బి. రామ్‌చందు మరియు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులందరిని హృదయపూర్వకంగా అభినందించారు. తమ కళాశాల విద్యార్థులకు నాణ్యమైన సాంకేతిక విద్యతో పాటు పోటీ పరీక్షలలో రాణించేలా ప్రత్యేక శిక్షణ అందిస్తోంది అని భవిష్యత్తులో కూడా మా విద్యార్థులు మరిన్ని ఉన్నత విజయాలు సాధించి కళాశాల ఖ్యాతిని దేశ




వ్యాప్తంగా చాటాలని ఆకాంక్షిస్తూ, ఈ విజయానికి కషి చేసిన అధ్యాపక బందానికి, సహకరించిన తల్లిదండ్రులకు ప్రత్యేక ధన్యవాదాలను తెలియజేశారు. ర్యాంకులు సాధించిన విద్యార్థులను, వివిధ విభాగాధిపతులను మరియు విద్యార్థులకు ప్రత్యేక శిక్షణను అందిచిన అధ్యాపకులను కాలేజీ చైర్మన్ డాక్టర్ వల్లూరుపల్లి నాగేశ్వరరావు, సెక్రటరీ కరెస్పాండెంట్ వల్లూరుపల్లి సత్యనారాయణరావు, కో సెక్రటరీ కరెస్పాండెంట్ వల్లూరుపల్లి రామకష్ణ మరియుప్రిన్సిపాల్‌రాజశేఖర్,మెంటార్ ఎన్.ఎస్.ఎస .వి.రామాంజనేయులు అభినందించారు.

# ద్వారకాతిరుమలకి ఆధ్యాత్మిక శోభ.... రూ. 29 కోట్ల అభివృద్ధి పనులను ప్రారంభించిన మంత్రి ఆనం, ఎమ్మెల్యే మద్దిపాటి.

**జనసముద్రం న్యూస్ మే.09.**

ఏలూరు జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి క్షేత్రంలో అభివృద్ధి పథంలో మరో అడుగు ముందుకు వేసింది. రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి శనివారం క్షేత్రంలో పర్యటించి, సుమారు రూ. 29 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించిన పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట రాజుతో కలిసి ఆయన ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

మంత్రి పర్యటన సందర్భంగా ఆలయ అధికారులు ,ప్రజాప్రతినిధులు ఆయనకు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. ముందుగా స్వామివారిని దర్శించుకున్న మంత్రికి, ఆలయ అధికారులు ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనం అనంతరం ఆలయ ముఖమండపంలో వేద పండితులు మంత్రికి 'వేద ఆశీర్వచనం' అందజేశారు. ఆలయ ఈవో , ధర్మకర్తలు స్వామివారి శేషవస్త్రం, ప్రసాదాలను మంత్రికి అందజేశారు.క్షేత్రానికి వచ్చే భక్తుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో, మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయంగా

అనివెట్టి మండపం ఫేజ్-2 దాదాపు రూ. 12 కోట్ల వ్యయంతో నిర్మించిన ఈ విశాలమైన మండపం భక్తులకు ఎంతో ఉపయుక్తంగా ఉండనుంది.

క్యూ కాంప్లెక్స్ భక్తులు ఎండ, వానల నుండి రక్షణ పొందుతూ ప్రశాంతంగా వేచి ఉండేందుకు రూ. 12.50 కోట్లతో నిర్మించిన అత్యాధునిక క్యూ కాంప్లెక్స్‌ను మంత్రి ప్రారంభించారు.

శివాలయం రాజగోపురం క్షేత్రంలోని శివాలయం వద్ద రూ. 4.50 కోట్లతో నిర్మించిన ఐదు అంతస్తుల





రాజగోపురం ఆలయానికి సరికొత్త ఆధ్యాత్మిక శోభను చేకూర్చింది. అనంతరం మంత్రి ఆనం మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రాష్ట్రంలోని అన్ని ప్రధాన దేవాలయాల్లో భక్తులకు ఇబ్బంది కలగకుండా మాస్టర్ ప్లాన్ రూపొందిస్తున్నాం. ద్వారకాతిరుమల క్షేత్రాన్ని మరింత సుందరంగా తీర్చిదిద్ది, సామాన్య భక్తుడికి కూడా త్వరితగతిన దర్శనం కలిగేలా చర్యలు తీసుకుంటున్నాం. నిధుల కొరత లేకుండా ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట రాజు, ధర్మకర్తల మండలి వంశపారపర్య ధర్మకర్త రాజా సూరనేని వెంకట సుధాకర్ రావు, అనువంశిక ధర్మకర్త సురనేని నివృత్తరావు, దేవస్థానం ఈవో వేంద్ర త్రినాధరావు, జాయింట్ కలెక్టర్ అభిషేక్ గౌడ్ ,డి.ఎస్.పి శ్రావణ్ కుమార్ ,పాలక మండలి సభ్యులు చింతమనేని హనుమంతరావు, యెలమాటి శ్రీనివాసరావు, చలువాది శివ కృష్ణ బ్రహ్మయ్య, పల్లి శ్రీనివాసరెడ్డి, ఆల్టి సత్యనారాయణ, కాకి సురేష్ కూమార్, అచ్యుత సత్యనారాయణ, హోట వీరభద్రరావు, కంపసాటి నాగ సీత, పాలూరి



వెంకట చరిత, కింతాడ కళావతి, బత్తిన ప్రమీల, కడియం సత్యవతి, చిరుగూరి సుశీల, కసిరెడ్డి మధులత, యుకే సుహాసిని, ఎక్స్ అఫీషియో సభ్యుడిగా ఆలయ ప్రధానార్చకులు పీ వీ ఎస్ ఎస్ ఆర్ జగన్నాథాచార్యులు, ప్రత్యేక ఆహ్వానితులుగా ముప్పరాజు శ్రీనివాసరావు, గెద్దమనుగు రవికుమార్, తాండ్ర సందీప్, దొడ్లిగర్ల సువర్ణరాజు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ డీవీ భాస్కర్, డీఈఓ వై. భద్రాజీ, ఏఈఓలు ఎం.దుర్గారావు, పి.నటరాజారావు, ఉమాపతి, ఎం ఎస్ ఎల్ శ్రీనివాస్ , ఐ.రమణరాజు, వి.నగేష్, పద్మావతి, కె. కిషోర్, జి.సుబ్రహ్మణ్యం, డీఈ టి.సూర్యనారాయణ భారీ సంఖ్యలో కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదల ఆరోగ్యానికి భరోసా 'ముఖ్యమంత్రి సహాయ నిధి': ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు

**-గన్నవరంలో ఘనంగా 118 మందికి చెక్కుల పంపిణీ కార్యక్రమం**
**-లబ్ధిదారుల ముఖాల్లో చిరునవ్వులు.. ప్రభుత్వానికి కృతజ్ఞతలు**
**-ప్రజాదర్బార్ ద్వారా వినతుల స్వీకరణ - తక్షణ పరిష్కారానికి ఆదేశం**

**గన్నవరం:మే 9 జనసముద్రం ప్రతినిధి వినోద్**

ఆపదలో ఉన్న పేద ప్రజలను ఆదుకోవడంలో ముఖ్యమంత్రి సహాయ నిధి (CMRF) కీలక పాత్ర పోషిస్తోందని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, గన్నవరం శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. శనివారం గన్నవరంలోని తన నివాసం మరియు ఎమ్మెల్యే కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నియోజకవర్గవ్యాప్తంగా మంజూరైన 118 సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆయన లబ్ధిదారులకు స్వయంగా అందజేశారు.

ఈ సందర్భంగా యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ.. నియోజకవర్గంలో ఎవరూ ఆరోగ్య సమస్యలకారణంగాఆర్థికంగా కుంగిపోకూడ దన్నదే ప్రభుత్వ ఉద్దేశమని తెలిపారు. గతంలో దరఖాస్తు చేసుకున్న వారి వివరాలను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ, గరిష్ట స్థాయిలో నిధులు మంజూరయ్యేలా కృషి చేస్తున్నామని వివరించారు. ఈ రోజు పంపిణీ



చేసిన 118 చెక్కులు బాధితుల కుటుంబాలకు కొండంత అండగా నిలుస్తాయని ఆయన ఆకాంక్షించారు. ప్రజా సేవకే తన ప్రథమ ప్రాధాన్యతని, అభివృద్ధి మరియు సంక్షేమం రెండు కళ్లుగా గన్నవరం నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతామని ధీమా వ్యక్తం చేశారు.చెక్కుల పంపిణీ అనంతరం నిర్వహించిన 'ప్రజాదర్బార్'కు నియోజకవర్గంలోని గన్నవరం, ఉంగుటూరు, విజయవాడ రూరల్, బాపులపాడు మండలాల నుండి ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. పింఛన్లు, రేషన్ కార్డులు, భూ సమస్యలు మరియు స్థానిక మౌలిక సదుపాయాల గురించి ప్రజలు ఎమ్మెల్యేకు విన్నవించుకున్నారు. ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించిన ఆయన, కొన్ని సమస్యలకు అక్కడికక్కడే పరిష్కారం చూపగా, మరికొన్నింటిపై సంబంధిత శాఖల అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ఎమ్మెల్యే చొరవతో తమకు ఆర్థిక సాయం అందడంపై లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు. కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొంది ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న తమను ప్రభుత్వం ఆదుకోవడం పట్ల ముఖ్యమంత్రికి, ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ముఖ్య నాయకులు, వివిధ మండలాల ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు మరియు ఎమ్మెల్యే కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

# ప్రజలకు సేవ చేయడమే నిజమైన రాజకీయం : కంభంపాటి అనిల్ కుమార్

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల, మే 9 :**

ప్రజలకు సేవ చేయడమే నిజమైన రాజకీయం అని మాచర్ల పట్టణ టీడీపీ సీనియర్ నాయకులు కంభంపాటి అనిల్ కుమార్ అన్నారు. ఒక రాజకీయ నాయకుడికి ముందుగా ఉండాల్సినవి నీతి, నిజాయితీ. రాజకీయం లో నిజాయితీగా మన కర్తవ్యం నేరవేర్చుకుంటూ పోతే గుర్తింపు దానంతట అదే వస్తుందని, తద్వారా పార్టీ అధిష్ఠానం తగినంత గుర్తింపు ఇచ్చి గౌరవిస్తుందని అనిల్ కుమార్ చెప్పారు. ప్రజలకు నిజాయితీగా సేవ చేస్తే వారు మనల్ని గుర్తించి, రాజకీయంగా ఆదరిస్తారని తెలిపారు.



కంభంపాటి అనిల్ కుమార్,
మాచర్ల పట్టణ టీడీపీ సీనియర్ నాయకులు

# ఇంటర్ ఫలితాల్లో కృష్ణవేణి జూనియర్ కాలేజీ ప్రభంజనం



**జనసముద్రంన్యూస్, మాచర్ల, మే 9 .:**

ఇటీవల విడుదలైన జూనియర్ ఇంటర్ పరీక్షా ఫలితాల్లో పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ కి ఎదురుగా ఉన్న కృష్ణవేణి జూనియర్ కాలేజీ ప్రభంజనం సృష్టించింది. ఈ కాలేజీ కి చెందిన వెల్దుర్తి మండలంలోని యర్రబాలెం గ్రామానికి చెందిన విద్యార్థినీ బాలబోయిన నాగలక్ష్మి ఇంటివద్ద నుండి డైలీ బస్ సర్వీస్ చేస్తూ కూడా మంచి ప్రతిభ కనబరిచింది. మొదటి సంవత్సరం ఎంపీసీ (మెరిట్) గ్రూప్ లో 470 మార్కులకు గాను 425 మార్కులు సాధించింది. ఈ సందర్భంగా నాగలక్ష్మి కి కాలేజీ యాజమాన్యం, తోటి విద్యార్థులు అభినందనలు తెలియజేశారు.

# బాలికపై పాస్టర్ అత్యాచారం

## ఆపై గర్భస్రావం మాత్రలు ఇచ్చిన పాస్టర్

**జన సముద్రం న్యూస్,ఏలూరు జిల్లా ,మే 9 :-**

లింగపాలెం మండలం కల్లాచెరువు గ్రామానికి చెందిన ఒక్క కుటుంబం అక్కడ స్థానికంగా ఉన్న చర్చ్ కు వెళ్తూ ఉండేవారు. అక్కడే పాస్టర్ గా ఉంటున్న చౌటపల్లి రాంబాబు(35) బాలికకు మాయమాటలు చెప్పి కొన్ని రోజులుగా బాలికపై అత్యాచారం చేసాడు. బాధితురాలు ఇంటికి పాస్టర్ రాంబాబు తరచూ వెళుతూ ఆ కుటుంబ సభ్యులతో ఒక్క సభ్యుడిలా ఉంటూ కుటుంబంలో ఉన్న 14 ఏళ్ల బాలికకు మాయమాటలు చెప్పి లొంగదీసుకొని కొన్ని రోజులుగా బాలికపై అత్యాచారానికి పాల్పడుతున్నడు.బాలిక ఈమధ్య తీవ్ర అనారోగ్యానికి గురి కావడంతో వైద్యం కోసం ఆసుపత్రికి తీసుకువెళ్లగా బాలిక అత్యాచారానికి గురయిన విషయం వెలుగులోకి వచ్చింది.సదరు ఘటనపై కుటుంబ సభ్యులు



తడికలపూడి పోలీసులకు ఫిర్యాదు చేసారు. అనంతరం బాలికను మెరుగైన వైద్యం కోసం ఏలూరు సర్వజన ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి నిందితుడు
పాస్టర్ రాంబాబు కోసం గాలిస్తున్నరు.

# శ్రీ వేంకటేశ్వరుని దర్శనానికి బారులు తీరిన భక్తజనం..



**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం.మే.09.**

మండలంలోని డోకిపర్రు మహాక్షేత్రంలోని భూ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆలయంలో స్వామివారిని దర్శించుకునేందుకు శనివారం తండోపతండాలుగా భక్తజనం బారులు తీరారు. భక్తులు తమ తమ మొక్కుబడులను భక్తి ప్రపత్తులతో తీర్చుకున్నారు. దూర ప్రాంతాల నుండి వచ్చిన వేలాది మంది భక్తులకు భారీ అన్న సమారాధనను నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్(మెయిల్) అధినేత, దేవస్థాన వ్యవస్థాపక ధర్మకర్తలు పురిటిపాటి వేంకట కష్ణారెడ్డి, సుధారెడ్డి ఆర్థిక సాయంతో జరిగిందని నిర్వాహకులు కొమ్మారెడ్డి బాపిరెడ్డి, విజయ భాస్కరమ్మ తెలిపారు. వేలాది మంది భక్తులు అన్న ప్రసాదాల్ని స్వీకరించారన్నారు. తొలుత





స్వామివారికి విశేషాభిషాకాలతో పాటు ప్రత్యేక పూజల్ని వేద పండితులు చేపట్టారు. స్వామివారి దర్శనానికి అధికసంఖ్యలో భక్తులు బారులు తీరారు. స్వామివారు సర్వ పుష్పాలంకరణతో భక్తులకు దర్శనమిచ్చారు. స్వామివారిని దర్శించుకున్న భక్తులు తీర్థ ప్రసాదాల్ని స్వీకరించారు.

# నేదురుమల్లి జనార్దన్ రెడ్డి 12వ వర్ధంతి .

**నెల్లూరు, మే 9, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**

నెల్లూరు ఇందిరా భవన్లోమాజీ ముఖ్యమంత్రివర్యులు స్వర్గీయ నేదురుమల్లి జనార్దన్ రెడ్డి 12వ వర్ధంతి సందర్భంగా ఆయనకు ఘనంగా నివాళులు అర్పించిన నెల్లూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నారపరెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి.ఉపాధ్యక్షుడు బాల సుధాకర్ ఆధ్వర్యంలో పేదలకు దుప్పట్ల పంపిణీ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,

నేదురుమల్లి జనార్దన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో ఒక క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా పార్టీలో అంచలంచలుగా ఎదిగి పార్టీలో అన్యుతమైన కాంగ్రెస్ వర్కింగ్ మెంబర్ గా పనిచేయడమే కాకుండా. అదేవిధంగా ఈ దేశంలో ఉన్నటువంటి నాలుగు చట్టసభల్లో ఉన్నటువంటి శాసన మండలిలో కావచ్చు అదేవిధంగా పార్లమెంటులో ఉండేటువంటి ఉభయసభల్లో కావచ్చు ముఖ్యమంత్రిగా, విద్యాశాఖ మంత్రిగా రాష్ట్రానికి ఎంతో సేవలందించినటువంటి ఈ యొక్క ముఖ్య నేతగా జిల్లా ప్రజలు ఇప్పుడు గుర్తు పెట్టుకోవాలనీ. మరి ముఖ్యంగా ఆనాటి రామారావు వచ్చి . మున్సీబ్ కర్ణం వ్యవస్థను



రద్దు చేస్తే రైతులు అయోమయంలో తమ పొలాలకు సంబంధించిన కాగితాలు ఎప్పుడు దొరుకుతాయో అని ఆఫీసుల చుట్టూ తిరిగేటటువంటి రోజుల్లో పట్టాదారి పాస్ బుక్ వ్యవస్థ తీసుకొచ్చి రైతులకు భూమి యొక్క హక్కులు కల్పించి ఆ యొక్క హక్కులను పుస్తక రూపంలో రైతులకు అందజేసినటువంటి వ్యక్తి ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్దన్ రెడ్డి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కే సంజయ్ కుమార్,కిషోర్, బద్రి తదితరులు పాల్గొన్నారు.

# ప్రసన్న వెంకటేశ్వరస్వామి వారి ఆలయ పునః నిర్మాణ శంఖుస్థాపన.

**నెల్లూరు, మే 9, జనసముద్రం జిల్లా ప్రతినిధి**

అల్లూరు మండలం, ఇందుపూరు గ్రామంలో వెలిసిన శ్రీశ్రీశ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి వారి ఆలయ పునః నిర్మాణ శంఖుస్థాపన కార్యక్రమంకు నెల్లూరు పార్లమెంట్ సభ్యులువేమిరెడ్డిప్రభాకర్‌రెడ్డి, కావలినియోజకవర్గశాసన సభ్యులు దగుమాటి వెంకట కృష్ణారెడ్డి లతో కలిసి హాజరైన శాసనమండలి సభ్యులు,టీడీపీ నెల్లూరు జిల్లా అధ్యక్షులు బీదరవిచంద్రముందుగాఆలయఅర్చకులు మంగళవాద్యాలు , పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. అనంతరంవేద పండితులు నిర్వహించిన ప్రత్యేక పూజలలో వేమిరెడ్డి, బీద, కావ్య పాల్గొని స్వామి వారి ఆశీస్సులు పొందారు. ఈ



కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులతో పాటు గ్రామస్థులు పాల్గొన్నారు.

# బీదా రవిచంద్రకు సన్మానం..



**నెల్లూరు, మే 9, జన సముద్రం జిల్లా ప్రతినిధి.**

మహానాడు ఏర్పాట్లతో భాగంగా నెల్లూరు జిల్లా టీడీపీ అధ్యక్షులు బీదా రవిచంద్రతో తిరుపతి జిల్లా టీడీపీ అధ్యక్షురాలు పనబాక లక్ష్మీ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆమెతోపాటు ముఖ్యమంత్రి కార్యక్రమాల కోఆర్డినేటర్ మంతెన సత్యనారాయణరాజు, టీడీపీ రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ బీవీ వెంకటరాముడులు బీదా రవిచంద్రను సన్మానించారు.

# హ్యూమన్ రైట్స్ రాష్ట్ర ప్రతినిధిగా ఎన్నికైనందుకు శుభాకాంక్షలు తెలిపిన వేమిరెడ్డి

**నెల్లూరు, మే 9 జన సముద్రం జిల్లా ప్రతినిధి.**

హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ రాష్ట్ర మైనారిటీ సెల్ అధ్యక్షుడిగా నియమితులైన మాజీ కౌన్సిలర్ షేక్ బాసు కి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ డైరెక్టర్ వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి శనివారం హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారుఈ సందర్భంగా వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి మాట్లాడుతూ, సామాజిక న్యాయం, మైనారిటీల హక్కుల పరిరక్షణ, ప్రజాసేవ పట్ల షేక్ బాసు కి ఉన్న నిబద్ధత ఎంతో అభినందనీయమని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను అర్థం చేసుకుని, వారికి అండగా నిలబడే నాయకత్వ లక్షణాలు ఆయనలో సమృద్ధిగా ఉన్నాయని కొనియాడారుహ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ రాష్ట్ర మైనారిటీ సెల్ అధ్యక్షుడిగా ఆయన నియామకం మైనారిటీ వర్గాల అభ్యున్నతికి, వారి హక్కుల పరిరక్షణకు మరింత



బలాన్నిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ, సమాజంలో బలహీన వర్గాల అభ్యున్నతికి షేక్ బాసు మరింత కృషి చేస్తారని ఆకాంక్షించారు.

# వైభవంగా విజయ వినాయకస్వామి కళ్యాణోత్సవం





**అన్నమయ్య జిల్లా మే 9 జన సముద్రం జిల్లా ప్రతినిధి.**

పుంగనూరు నియోజకవర్గం చౌడేపల్లి మండలం సింగిరిగుంటలో వెలసిన శ్రీ విజయ వినాయకస్వామి ఆలయంలో శనివారం కళ్యాణోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉదయాన్నే మూల స్వామివారి విగ్రహాలకి మహారుద్రాభిషేకం, అనంతరం శ్రీ సిద్ధి, బుద్ధి సమేత విజయ వినాయకస్వామి ఉత్సవమూర్తులను శోభాయమానంగా అలంకరించి వైభవంగా స్వామివారి కళ్యాణం జరిపించారు. అర్చకులు స్వామివారికి మహా మంగళహారతులు సమర్పించారు. ఉదయం నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు. పూజా కార్యక్రమాల అనంతరం ఆలయ ధర్మకర్తలు, విజయవాణి విద్యాసంస్థల ప్రతినిధులు భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పెద్ద ఎత్తున గ్రామస్తులు హాజరయ్యారు.

# ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశం

## గృహప్రవేశ వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు





**మే 9 జన సముద్రం జిల్లా ప్రతినిధి.**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాల ద్వారా ఇందిరమ్మ ఇంటి నిర్మాణం పూర్తి చేసుకొని శనివారం గృహ ప్రవేశం చేపట్టిన ఇందిరమ్మ ఇంటి కుటుంబ సభ్యులను కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు అభినందించారు. కోరుట్ల నియోజకవర్గంలోని మల్లాపూర్ మండలం సిరిపురం, ఇబ్రహీంపట్నం మండలం రాజేశ్వర్ రావు పేట లో జరిగిన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ వేడుకల్లో పాల్గొని ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారుల దంపతులను నూతన వస్త్రాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వనతడుపుల పుష్పలత నర్సయ్య, వేంపేట్ సర్పంచ్ గోరుముంతల ప్రవీణ్, మాజీ ఎంపీపీ నల్ల రాజన్న, మాజీ సర్పంచ్ లు జంగా గంగస్వామి, నల్ల బాపురెడ్డి, రామానుజం, గడ్డం లక్ష్పతి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రోటరీ ఆధ్వర్యంలో మహిళలకు లక్ష రూపాయల విలువైన కుట్టు మిషన్ల పంపిణీ

**తేదీ: 09 మే 2026 జన సముద్రం జిల్లా ప్రతినిధి.**

బాపట్ల: పర్చూరులోని రోటరీ గంగా ఇంకొల్లు భవనంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో, మహిళల స్వయం అభివృద్ధిలో భాగంగా పదిమంది లబ్ధిదారులకు లక్ష రూపాయల విలువైన కుట్టు మిషన్లను శనివారం పంపిణీ చేశారు. మహిళలు వారి కాళ్ళ మీద వారు నిలబడేందుకు రోటరీ కృషి చేస్తుందని కార్యదర్శి రాఘవరెడ్డి తెలిపారు. సార్ ప్రాజెక్ట్స్ & రోటరీ జూబ్లీ హిల్స్ దాతల సహకారంతో ఈ కుట్టు మిషన్లు పంపిణీ చేయబడ్డాయి. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.




# విలువలు, విశ్వసనీయత లేనటువంటి వ్యక్తి జగన్

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం పని చేస్తుంది

**నెల్లూరు, మే 9, జనసముద్రం జిల్లాప్రతినిధి.**

నెల్లూరు శనివారం ఉదయగిరి మాజీ శాసనసభ్యులు మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి నెల్లూరు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఉదయగిరి మాజీ శాసనసభ్యులు మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నటువంటి అత్యంత ప్రతిష్టాత్మమైన పసుపు పండగ మహానాడు. అలాంటి మహానాడు నెల్లూరు జిల్లాకి అవకాశం రావడం ,ఈనెల 27, 28, 29 తేదీలలో కోవూరు నియోజకవర్గంలోని, కొడవలూరు మండలం ఇస్కో కిసాన్ సెజ్ ప్రాంగణంలో మహానాడు ను చేయడానికి స్థానిక శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డి, పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షులు రవిచంద్ర,జిల్లాలోని మంత్రులు, ఎమ్మెల్యేలు, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు అందరం కలిసి శభాష్ నెల్లూరు అనే విధంగా మహానాడు నిర్వహించబోతున్నామని అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు , లోకేష్ బాబు సారధ్యంలో సంక్షేమం, అభివృద్ధి దిశగా పరిపాలన సాగిస్తున్నారని,

అల్లకల్లోలమైనటువంటి రాష్ట్రాన్ని గాడిని పెట్టడానికి ప్రయత్నం చేస్తున్నారని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి కోసం పెట్టుబడులను తీసుకురావడం కోసం నిరంతరం లోకేష్ బాబు పని చేస్తున్నారని మాది ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం పనిచేసే ప్రభుత్వమని, చంద్రబాబు నాయుడు అనుభవం, పవన్ కళ్యాణ్ సహకారం, బిజెపి కేంద్రం యొక్క సహకారంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి దిశగా ప్రభుత్వం పని చేస్తుందని తెలియజేశారు. ఆనాటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విలువల లేని రాజకీయం చేశార నీ,



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఒక రాజ్యం. ఈ రాజ్యానికి నేనే రాజును అనే విధంగా పరిపాలన చేశారు, విలువలు, విశ్వసనీయత అని ప్రతిసారి చెప్పే జగన్ కి ఆ విలువలు ,విశ్వసనీయత ఆయన దగ్గర లేదని ఆయన కోసం, పార్టీ కోసం త్యాగం చేస్తే చెప్పుడు మాటలు విని నీ గ్రాఫ్ బాగాలేదు శేఖరన్న అన్నారు, ప్రజలు ఎవరి గ్రాఫ్ బాగుందో నిర్ణయించడం జరిగింది. నా గ్రాఫ్ బాగాలేదని చెప్పిన సజ్జల రామకృష్ణారెడ్డి, ధనుంజయ రెడ్డి లు జగన్మోహన్ రెడ్డి గ్రాఫ్ గురించి చెప్పి ఉంటే బాగుండేదని అన్నారు. నెల్లూరు జిల్లా అంటే పుచ్చలపల్లి సుందరయ్య, ఆనం సంజీవరెడ్డి, ఏసీ సుబ్బారెడ్డి, నల్లపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి, నేదురుమల్లి జనార్దన్ రెడ్డి మహానుభావులు హుందా రాజకీయం నడిపారు. రాష్ట్ర రాజకీయాలను తలకిందులు చేసేటువంటి జిల్లా నెల్లూరు. అలాంటి నెల్లూరు జిల్లాలో ఉన్నటువంటి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కాకాని గోవర్ధన్ రెడ్డి గౌరవ మర్యాదలు లేకుండా ఇష్టం వచ్చినట్లు నోరు పారేసుకుని ముఖ్యమంత్రి పైన, లోకేష్ బాబు పైన ఇష్టానుసారంగా మాట్లాడితే జగన్మోహన్ రెడ్డి దగ్గర మెప్పు పొందచ్చని ఏది పడితే అది విర్రవీగుతున్నారు, ఈ మధ్యనే ప్రెస్ మీట్ పెట్టి మహానాడు పెట్టిన, మినీ మహానాడు పెట్టిన నెల్లూరు జిల్లాలో 2029 ఎన్నికల్లో పదికి, పది సీట్లు గెలుస్తామని జోష్యం చెప్తున్నా అన్నారు ఆయన, నీలాగే 2024 ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డి ఆయన పక్కన కూర్చొని నువ్వే ముఖ్యమంత్రి అవుతావని వేణు స్వామి కూడా జ్యోస్యం చెప్పాడు, ఇక్కడ ఈ నెల్లూరులో 2024లో నీ సారధ్యంలో 10 సీట్లు కొడతామని ఆరోజు నువ్వు జ్యోస్యం చెప్పావు అక్కడ ఆ వేణు స్వామి,.ఇక్కడ మా నెల్లూరు వేణు స్వామి వైన నీ జోష్యం ఫలించల. అదేవిధంగా 2029లో కూడా ఈ జిల్లాలో పదికి పది సీట్లు గెలిచేది కూటమి ప్రభుత్వమే ఇది శేఖర్ రెడ్డి చెబుతున్న జోస్యం అన్నారు. ఇష్టం వచ్చినట్లు అమర్యాదిగా మాట్లాడితే మేము కూడా మాట్లాడాల్సి వస్తుంది కాకాని అని హెచ్చరించారు. జగన్మోహన్ రెడ్డి కోసం ఊడిగం చేశామని నాకు పెద్ద కిరీటం పెట్టాడని, నీకు కూడా ఆ కొరవ సర్వ పెడతాడు అని అన్నారు. అదేవిధంగా రాజకీయాల్లో ఉన్నావు కాబట్టి రాజకీయ విమర్శలు చేయాలి అంతేకానీ వ్యక్తిగత విమర్శలు అనవసరం అన్నారు. ఉదాహరణకు సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిని నువ్వు సన్నగా ఉన్నావు, నువ్వు బక్కగా ఉన్నావు, గాలి వస్తే ఎగిరిపోతావు ఇలాంటి పనికిమాలిన మాటలు మాట్లాడటం వలన లేదా నువ్వు లావుగా ఉన్నంత మాత్రాన ఏమి లాభం లేదు లావు సన్నం కాదు రాజకీయాల్లో కావాల్సింది సేవ. పద్ధతిగా మాట్లాడితే, గౌరవంగా మాట్లాడితే బాగుంటుందని అన్నారు. ప్రకృతిని కొల్లగొట్టి కోట్ల రూపాయలు దోచుకున్నారని, రాష్ట్ర రాజధాని గురించి ఒక స్టాండ్ లేని మీరు, అమరావతి గురించి మాట్లాడే అర్హత లేదని అన్నారు. రాజశేఖర్ రెడ్డి కుమారుడిగా ఆయన పుణ్యాన ముఖ్యమంత్రి అయ్యాడు, ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రాజశేఖర్ రెడ్డి ఏం శేఖర్ అని ఎంతో గౌరవంగా పిలిచేవారని , జగన్మోహన్ రెడ్డి తండ్రికి తగ్గ తనయుడు కాదని ధ్వజమెత్తారు.

# పత్తికొండలో అట్టహాసంగా ముగిసిన శంకర్ నేత్రాలయ ఉచిత కంటి చికిత్స శిబిరం.

**( కర్నూలు జిల్లా) ఆలూరు మే09 జనసముద్రంన్యూస్ :-**

పత్తికొండ డివిజన్ కేంద్రంలో గత నెల 30 తారీకు ప్రారంభమైన శంకర్ నేత్రాలయ ఉచిత కంటి చికిత్స శిబిరం చిట్టెం హనుమాన్ ప్రసాద్, చిట్టెం శాంతి ఆర్థిక సౌజన్యంతో పది రోజుల క్యాంపు కార్యక్రమం శనివారం విజయవంతంగా ముగిసింది. ఈ ఉచిత కంటి శిబిరం విజయవంతం కావడానికి శంకర్ నేత్రాలయ కోఆర్డినేటర్ అరుణ్, కర్నూలు నీటిపారుదల శాఖ ఇంజనీర్ కృష్ణ నాయక్, రామకృష్ణ, ప్రిన్సిపాల్ వీరేశప్ప, డాక్టర్ రామారావు, సురేష్ కుమార్ ఐ ఆర్ ఎస్ తదితరులు సహాయ సహకారాలతో శంకర్ నేత్రాలయ డాక్టర్ నివేదిత(క ) డాక్టర్ సిమ్లి మరియు వారి సిబ్బంది సహాయ సహకారాలతో 885 మందికి నేత్ర పరీక్షలు చేయగా 90 మంది ఆపరేషన్ చేయుటకు అర్హులుగా గుర్తించి వారికి ఆపరేషన్ చేసి చూపునందించారు. ఈ కార్యక్రమం అంతా సజావుగా సాగడానికి యువ స్పందన సొసైటీ అధ్యక్షులు సురేంద్ర, కార్యదర్శి లక్ష్మన్న, ఆర్గనైజర్ నాగరాజు, మధు, గిరి, రమేష్, శ్రీమతిశోభ, కవిత, లక్ష్మి తదితర సిబ్బంది శంకర్ నేత్రాలయ కంటి చికిత్స కార్యక్రమానికి వెన్నుముకులా పనిచేశారు. పలువురు కంటి చికిత్స చేసుకున్న మహిళలు మాట్లాడుతూ యువ స్పందన సొసైటీ లో పనిచేస్తున్న యువకులు, యువతులు, బాలికలు చేస్తున్న సేవలను చూసి మదర్ తెరిసా చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. అంత బాగా ప్రతి ఒక్కరిని ఆప్యాయతతో మాట్లాడిస్తూ, నడవలేని వారిని వీల్ చైర్ లో తీసుకొని పోయి వారికి కావలసిన సేవలు అందించిన తీరును చూసి వారు వారికి ఆశీర్వాదాలు ఇస్తూ ప్రతి ఒక్కరికి







కృతజ్ఞతాభివందనాలు తెలియజేశారు. ఈ కార్యక్రమం ముగింపు సందర్భంగా పలువురు వత్తులు మాట్లాడుతూ చిట్టెం హనుమాన్ ప్రసాద్, చిట్టెం శాంతి లేకపోతే ఈ శిబిరం మేము పత్తికొండలో నిర్వహించే వాళ్ళము కాదు వారు ఆర్థిక సహాయం చేయడం వల్లనే ఈ కార్యక్రమం దిగ్విజయంగా పూర్తి చేసామని అన్నారు. అదేవిధంగా చిట్టెం హనుమాన్ ప్రసాద్ మాట్లాడుతూ మేము ఆర్థికంగా సాయం చేసి ఉండవచ్చు కానీ ఈ కార్యక్రమాన్ని ముందుకు నడిపింది కృష్ణా నాయక్, అరుణ్, రామారావు, తదితరులు ప్రభుత్వం వారిచే అనుమతులు పొంది ఈ కార్యక్రమాన్ని పత్తికొండలో నిర్వహించడానికి సహకరించిన వీరందరికీ నేను కృతజ్ఞతలు అని అన్నారు. రాబోవు కాలంలో దేవుడు అందరినీ చల్లగా చూస్తే ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో మన పత్తికొండ లో నిర్వహిస్తామని ఆయన అన్నారు. కృష్ణ నాయక్ మాట్లాడుతూ శంకర్ నేత్రాలయ కోఆర్డినేటర్ అరుణ్ తెలియజేసిన ప్రతి విషయాన్ని కన్ను ఆపరేషన్ చేయించుకున్న ప్రతి ఒక్కరూ పాటించాలని ఏ పొరపాటు జరిగిన ప్రమాదం ఆపరేషన్ చేయించుకున్న వాళ్లకే కాబట్టి అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా ప్రతి ఒక్కరూ యూస్ స్పందన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆపరేషన్ చేయించుకున్న పురుషులు మహిళలు, యూస్ స్పందన సొసైటీ టీం, శంకర్ నేత్రాలయ టీం పాల్గొన్నారు.

# ఆలూరువేదవతి ప్రాజెక్టుకు నిధులు కేటాయించి పనులు ప్రారంభించాలని డిమాండ్.

## మే 14న ఆలూరు లో రౌండ్ టేబుల్ సమావేశానికి సిపిఐ పిలుపు.

**( కర్నూలు జిల్లా) ఆలూరు మే 09 జనసముద్రం న్యూస్ :-**

ఆలూరు సిపిఐ కార్యాలయంలో నాయకుల సమావేశంలో సిపిఐ జాతీయ కార్యదర్శి కె రామకృష్ణ పాల్గొంటారు..సిపిఐ జిల్లా కార్యదర్శి గిడ్డయ్యవిశాలాంధ్ర -ఆలూరువేదవతి ప్రాజెక్టుకు తక్షణమే నిధులు కేటాయించి నిర్మాణ పనులు ప్రారంభించాలని కోరుతూ మే 14న ఆలూరు పట్టణంలోని ఉమా కళ్యాణ మండపంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి బి. గిడ్డయ్య తెలిపారు. స్థానిక సిపిఐ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలోనే అత్యంత వెనుకబడిన ఆలూరు నియోజకవర్గ అభివృద్ధికి వేదవతి ప్రాజెక్టు పూర్తి కావడం



అత్యవసరమన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా సాగునీరు, త్రాగునీరు నియోజవర్గంలో అన్ని గ్రామాలకు అందే అవకాశం ఉందని పేర్కొన్నారు. ప్రభుత్వాలు ప్రాజెక్టుకు తగిన నిధులు కేటాయించకుండా నిర్లక్ష్యం చేయడం వల్ల ఆలూరు ప్రాంతానికి తీవ్ర అన్యాయం జరుగుతోందని విమర్శించారు. రాజకీయాలకు అతీతంగా ప్రజలు, ప్రజా సంఘాలు, అన్ని పార్టీల నాయకులు కలిసి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు.

ఈ సమావేశానికి సిపిఐ జాతీయ కార్యదర్శి కె. రామకృష్ణ హాజరవుతారని, రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాల నాయకులు, మేధావులు, విద్యార్థులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సూచనలు ఇవ్వాలని ఆయన కోరారు.

విలేకరుల సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి పి. రామాంజనేయులు, రైతు సంఘం తాలూకా కార్యదర్శి సి. గోపాలు, ఏఐటీయూసీ నాయకులు శివ తదితరులు పాల్గొన్నారు.

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం



# తూకం వేసిన ధాన్యం మిల్లులకు తరలించాలి

- టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉంచుకోవాలి
- జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్
- రగుడు ధాన్యం కొనుగోలు కేంద్రం తనిఖీ



**జనసముద్రం రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి మే 9**

ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతుల నుండి సేకరించి తూకం వేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లులకు తరలించేలా చూడాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.

శనివారం సిరిసిల్ల మున్సిపల్ పరిధి రగుడులో మెప్మా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రంలో రైతుల సౌకర్యార్థం కల్పించిన సౌకర్యాలు దిగుబడి వివరాలు హమాలీల గురించి ఆరా తీశారు.


కొనుగోలు కేంద్రాల్లో రైతుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు కల్పించడం జరిగిందని తెలిపారు. రైతులు కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకువచ్చిన వెంటనే జాప్యం చేయకుండా తూకం వేయాలని అందుకు సరిపడా హమాలీలు అందుబాటులో ఉండేలా చూసుకోవాలన్నారు స్థానిక రైతులతో మాట్లాడి ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు అకాల వర్షాల నేపథ్యంలో ధాన్యంతడవకుండా సరిపడా టార్పాలిన్లు అందుబాటులో పెట్టుకోవాలని సూచించారు. ఇప్పటి వరకు ఎంత ధాన్యం సేకరించారు ఎంత వరకు ఆన్ లైన్ ట్యాబ్ ఎంట్రీ పూర్తయింది అనే వివరాలను కొనుగోలు కేంద్రం నిర్వాహకులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.

కొనుగోలు కేంద్రాల నుండి రైస్ మిల్లులకు ధాన్యం తరలించేందుకు వాహనాల కొరత లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ట్రాక్టర్ల ద్వారా ధాన్యం తరలించే అవకాశం ఉందని, జాప్యం చేయకుండా తరలించాలని, మిల్లుల్లో ధాన్యం బస్తాలు త్వరగా అన్ లోడ్ అయ్యేలా పర్యవేక్షణ చేయాలని అధికారులకు సూచించారు.

తనిఖీలో జిల్లా పౌర సరఫరాల అధికారి బుచ్చిబాబు, మేనేజర్ నరసింహ, వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, సహకార శాఖ అధికారి రామకృష్ణ, మెప్మా ఏవో మీర్జా ఫసహత్ అలీ బేగ్ తహసీల్దార్ జయంత్ తదితరులు ఉన్నారు

# రామవరప్పాడులో వధూవరులను ఆశీర్వదించిన వల్లభనేని వంశీ

**విజయవాడ రూరల్ (రామవరప్పాడు):**
**జనసముద్రం ప్రతినిధి సురేష్**




విజయవాడ రూరల్ మండలం రామవరప్పాడు గ్రామంలో శనివారం జరిగిన లోకేష్ – సాయి కుమారి వివాహ వేడుకకు గన్నవరం మాజీ శాసనసభ్యులు వల్లభనేని వంశీ మోహన్ హాజరయ్యారు. పెళ్లి మండపానికి చేరుకున్న ఆయనకు వధూవరుల కుటుంబ సభ్యులు, స్థానిక నాయకులు ఘనస్వాగతం పలికారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన వంశీ, వారికి పెళ్లి శుభాకాంక్షలు తెలియజేశారు. వివాహ వేడుకలో భాగంగా ఆయన కుటుంబ సభ్యులతో ముచ్చటించి, వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన రాకతో పెళ్లి ఇంట పండుగ వాతావరణం నెలకొంది. బంధుమిత్రులు, గ్రామస్తులతో వంశీ సరదాగా గడుపుతూ ఫోటోలు దిగారు.

వివాహ వేడుక అనంతరం అక్కడికి వచ్చిన స్థానిక ప్రజలు, అభిమానులతో వంశీ కాసేపు మాట్లాడారు. గ్రామంలోని సమస్యల గురించి, ప్రస్తుత పరిస్థితుల గురించి ఆరా తీశారు. నియోజకవర్గ ప్రజలకు తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని ఈ సందర్భంగా ఆయన పునరుద్ఘాటించారు. రాజకీయాలకు అతీతంగా అందరినీ పలకరిస్తూ ఆయన గడిపిన సమయం స్థానికులను ఆకట్టుకుంది.

ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామ ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, వల్లభనేని వంశీ అనుచరులు మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు ఉన్నారు.

# 50 శాతం రాయితీతో వ్యవసాయ పరికరాలు అర్హులైన రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**మార్కాపురం, మే 9 (జనసముద్రం న్యూస్)**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2025 ఎస్ఎంఏఎం (స్ ఎమ్ ఏ ఎమ్) పథకం ద్వారా రైతులకు వ్యక్తిగత వ్యవసాయ పరికరాలను రాయితీపై అందజేస్తోందని ఇన్‌చార్జ్ మండల వ్యవసాయ అధికారి జి. శివగంగప్రసాద్ తెలిపారు.

ఈ పథకం కింద ఎస్సీ, ఎస్టీ, మహిళా రైతులు, చిన్న మరియు సన్నకారు రైతులకు 50 శాతం రాయితీ, జనరల్ కేటగిరికి చెందిన పెద్ద రైతులకు 40 శాతం రాయితీ అందజేయనున్నట్లు పేర్కొన్నారు. ఒక రైతు కుటుంబానికి గరిష్ఠంగా రూ.50 వేల వరకు వ్యవసాయ పరికరాలపై రాయితీ వర్తిస్తుందని తెలిపారు.

వ్యవసాయ శాఖ ద్వారా ట్రాక్టర్లు, ట్రాలీలు, రోటవేటర్లు, మినీ ట్రాక్టర్లు, తుమ్మిచెక్కల యంత్రాలు, మల్టీక్రాప్ త్రెషర్లు, చాఫ్ కట్టర్లు, బ్రష్ కట్టర్లు, పవర్ స్ప్రేయర్లు తదితర పరికరాలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. పథకానికి సంబంధించిన పూర్తి వివరాలు, పరికరాల జాబితా, రేట్లు రైతు సేవా కేంద్రాల్లో అందుబాటులో ఉంటాయని తెలిపారు. రైతులు తమ సందేహాలను సమీప రైతు సేవా కేంద్రాలను సంప్రదించి నివృత్తి చేసుకోవాలని సూచించారు.

అలాగే రైతులు అగ్రికల్చర్ ఇన్ఫర్మేషన్ యాప్ లేదా మీ సేవా కేంద్రాల ద్వారా స్వయంగా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.

# జోరుగా ఐపిఎల్ బెట్టింగ్లు
# ఐపీఎల్ బెట్టింగ్‌లకు అప్పుల ఊబిలో కూరుకుపోతున్న యువత




**భీమవరం మే 9 జనసముద్రం పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి ధనుంజయ్**

ఐపీఎల్ సీజన్ ప్రారంభమైనప్పటి నుంచి ఆన్‌లైన్ బెట్టింగ్‌ల మోజు యువతను తీవ్రంగా ప్రభావితం చేస్తోంది. తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదించాలనే ఆశతో పలువురు యువకులు బెట్టింగ్ యాప్‌లకు ఆకర్షితులై భారీగా డబ్బులు కోల్పోతున్నారు. మొదట చిన్న మొత్తాలతో ప్రారంభమైన బెట్టింగ్‌లు తరువాత లక్షల్లో అప్పులుగా మారి కుటుంబాలపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. అప్పుల బాధలు తాగలేక కొందరు సూసైడ్ ల వరకు వెళ్తున్నారు.

ముఖ్యంగా మొబైల్ యాప్‌లు, సోషల్ మీడియా ప్రకటనలు యువతను తప్పుదోవ పట్టిస్తున్నాయని పెద్దలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. డబ్బులు కోల్పోయిన కొందరు యువకులు అప్పుల ఊబిలో కూరుకుపోయి మానసిక ఒత్తిడికి గురవుతున్నారు. అప్పులు తీర్చలేక కుటుంబ సభ్యులతో గొడవలు, ఆత్మహత్యాయత్నాలు వంటి ఘటనలు కూడా చోటుచేసుకుంటున్నాయని సమాచారం.

పోలీసులు పలుమార్లు హెచ్చరికలు జారీ చేసినప్పటికీ గుట్టుచప్పుడు కాకుండా బెట్టింగ్ వ్యవహారాలు కొనసాగుతున్నాయి. యువత బెట్టింగ్‌లకు దూరంగా ఉండి తమ భవిష్యత్తుపై దృష్టి పెట్టాలని సామాజికవేత్తలు సూచిస్తున్నారు. తల్లిదండ్రులు కూడా పిల్లల మొబైల్ వినియోగంపై పర్యవేక్షణ అవసరమని అభిప్రాయపడుతున్నారు.

# సమీపిస్తున్న గోదావరి పుష్కరాలు.. నరసాపురంలో తిష్ట వేసిన సమస్యలు








**నరసాపురం మే 09 జనసముద్రం**
**పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి ధనుంజయ్**


ఈ ఏడాది జరగనున్న గోదావరి పుష్కరాలను పురస్కరించుకుని నరసాపురంలో అభివృద్ధి పనులు వేగవంతం కావాల్సి ఉండగా, పట్టణంలో నెలకొన్న పలు సమస్యలు భక్తులను ఆందోళనకు గురిచేస్తున్నాయి. ముఖ్యంగా గోదావరి తీర ప్రాంతంలో ఉన్న ప్రొటెక్షన్ వాల్ దెబ్బతినడం, డంపింగ్ యార్డ్ సమస్య తీవ్ర రూపం దాల్చడం స్థానికుల్లో ఆగ్రహం వ్యక్తమవుతోంది.

గోదావరి తీర ప్రాంతంలో నిర్మించిన రక్షణ గోడ పలుచోట్ల దెబ్బతిని ప్రమాదకరంగా మారింది. పుష్కరాల సమయంలో లక్షలాది మంది భక్తులు రాష్ట్ర నలుమూలల నుంచి నరసాపురం గోదావరి స్నానాలకు తరలివచ్చే అవకాశం ఉండటంతో వెంటనే మరమ్మతులు చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఇక పట్టణ పరిసర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డ్ నుంచి వ్యాపిస్తున్న దుర్వాసన, చెత్త పేరుకుపోవడం వల్ల పర్యావరణ కాలుష్యం పెరుగుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పవిత్ర గోదావరి పుష్కరాల ముందు డంపింగ్ యార్డ్‌ను పూర్తిస్థాయిలో పట్టణ ప్రజలకు అందుబాటులో తీసుకురావాలని ప్రజల డిమాండ్ చేస్తున్నారు. నర్సాపురం పట్టణంలో బస్టాండ్ ప్రాంతం చేతతో నిండిపోయింది. ఇలా చెప్పుకుంటూ పోతే చాలా ప్రాంతాల పరిస్థితి ఇదే ఈ ప్రాంతాల నింటిని పూర్తిగా శుభ్రపరచాలని కోరుతున్నారు.

పుష్కరాల నేపథ్యంలో నరసాపురాన్ని అందంగా తీర్చిదిద్దేందుకు అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. రహదారులు, పారిశుధ్యం, తాగునీరు, భక్తులకు సౌకర్యాల కల్పనపై దృష్టి సారించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. “పుష్కరాలు మన సంప్రదాయం, మన భక్తి. భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఇప్పటి నుంచే చర్యలు తీసుకోవాలి” అని స్థానికులు పేర్కొన్నారు.

# ఈ నెల 11 నుండి విద్యా వారోత్సవాలను విజయవంతం చేయాలి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు,

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా**
**ప్రతినిధి సిరిపురం మధుకర్ మే 9, 2026:**





ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఈ నెల 11వ తేదీ నుండి చేపట్టనున్న విద్యా వారోత్సవాలను విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి ఇతర ఉన్నతాధికాలతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులతో విద్యా వారోత్సవాలు, ధాన్యం కొనుగోలు, రైతు నమోదు, జనగణన అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రభుత్వం చేపట్టనున్న విద్యా వారోత్సవాలను విజయవంతం చేసేలా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. సంక్షేమ, వారం, రైతు వారోత్సవాల అనంతరం విద్యా వారోత్సవాలను నిర్వహించడం జరుగుతుందని, ఈ క్రమంలో కార్యాచరణ ప్రకారం ఈ నెల 11వ తేదీ నుండి 17వ తేదీ వరకు విద్యా వారోత్సవాలను సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. విద్యా వారోత్సవాల్లో భాగంగా విద్యాసంస్థలలో పనుల శంకుస్థాపనలు, ఎస్ ఎస్ సి పరీక్షల్లో అనుత్తీర్ణులైన విద్యార్థుల ఉత్తీర్ణత కోసం ప్రత్యేక విద్యా శిబిరాల నిర్వహణ, వర్క్ షాప్ ల ఏర్పాటు, బడిబాట కార్యక్రమం, పోషకుల సమావేశాలు, విద్యా వేడుకల కార్యక్రమాలు ప్రణాళిక ప్రకారం నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో విద్యార్థులు, తల్లిదండ్రులు, అధికారులు, ప్రజా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో భాగస్వామ్యం అయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రైతు నమోదు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని, జనగణన ప్రక్రియకు సంబంధించి స్వీయ గణన ప్రక్రియను వేగవంతం చేయాలని తెలిపారు. వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియలో వేగం పెంచాలని, వర్షాలకు ధాన్యం తడిసిపోకుండా ఉండేలా తగు చర్యలు తీసుకోవాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే తరలింపు చేపట్టాలని తెలిపారు. అవసరం ఉన్న గోనె సంచులు, లారీలు, తగినంత మంది హమాలీలను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు.

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియలో భాగంగా జిల్లాలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా నిబంధనల ప్రకారం రైతుల వద్ద నుండి నాణ్యమైన ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని, ఇప్పటివరకు 25వేల మెట్రిక్ టన్నులను కొనుగోలు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో 12 రైస్ మిల్లులలో ప్రక్రియ ప్రారంభించడం జరిగిందని, ధాన్యం నిల్వ చేసేందుకు 6 గోదాములను గుర్తించడం జరిగిందని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు మౌలిక సదుపాయాలు కల్పించి, లారీలు, హమాలీల కొరత లేకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ప్రతిరోజు క్షేత్రస్థాయిలో పర్యటించి కార్యక్రమనిర్వహణపైపర్యవేక్షించడంజరుగుతుందని, ఈ నెల 11వ తేదీ నుండి విద్యా వారోత్సవాల నిర్వహణకు అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు. రైతు నమోదులో భాగంగా జిల్లాలోని రైతుల వివరాలు నమోదు ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. జన గణనలో భాగంగా ఈ నెల 10వ తేదీ వరకు స్వీయ గణన కార్యక్రమం పై ప్రజలకు అవగాహన కల్పించి వివరాలు నమోదు చేసుకునేలా ప్రోత్సహించడం జరుగుతుందని, 11వ తేదీ నుండి చేపట్టనున్నఇండ్ల గణన నిర్వహణపై ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లకు శిక్షణ అందించడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం కార్యక్రమాల నిర్వహణప తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు పి. చంద్రయ్య, వి.రాములు, జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ, జిల్లా పౌరసరఫరాల అధికారి బ్రహ్మారావు, మంచిర్యాల మున్సిపల్ కమిషనర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గన్నవరం నియోజకవర్గంలో 123 మంది లబ్ధిదారులకు రూ.77,47,637 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన విప్, ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు

## – గత సార్వత్రిక ఎన్నికల సమయంలో పెండింగ్‌లో ఉన్న 55 మంది దరఖాస్తుదారులకు కూడా నేడు ఆర్థిక సాయం అందజేత

**గన్నవరం నియోజకవర్గ జన సముద్రం ప్రతినిధి సురేష్**





గన్నవరం నియోజకవర్గ పరిధిలోని నిరుపేదలకు అండగా నిలుస్తూ ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన ఆర్థిక సహాయ చెక్కులను ఏపీ ప్రభుత్వవిప్,గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు శనివారం లబ్ధిదారులకు అందజేశారు.

గన్నవరంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మొత్తం 123 మంది లబ్ధిదారులకు రూ.77,47,637 విలువైన చెక్కులను ఆయన స్వయంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గత ప్రభుత్వ హయాంలో గత సార్వత్రిక ఎన్నికల సమయంలో పెండింగ్‌లో ఉన్న సీఎంఆర్ఎఫ్ దరఖాస్తులను ప్రత్యేక చొరవతో ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి మంజూరు చేయించినట్లు తెలిపారు. ఎన్నికలకు ముందు నుంచి పెండింగ్‌లో ఉన్న 55 మంది లబ్ధిదారులకుకూడాఈరోజు చెక్కులు అందజేయడం జరిగిందన్నారు. గన్నవరం మండలానికి చెందిన 43 మందికి రూ.21,55,315, బాపులపాడు మండలానికిచెందిన30 మందికి రూ.19,04,665, ఉంగుటూరు మండలానికి చెందిన 13 మందికి రూ.8,88,701, విజయవాడ రూరల్ ప్రాంతానికి చెందిన 35 మందికి రూ.27,42,596, ఇతర ప్రాంతాలకు చెందిన ఇద్దరికి రూ.56,360 మొత్తాన్ని పంపిణీ చేసినట్లు వివరించారు. నియోజకవర్గంలో పేద ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం పీహెచ్‌సీ, సీహెచ్‌సీ కేంద్రాల ద్వారా మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. గన్నవరంలో గౌడపేట, సాలిపేట, చెంచూలకాలనీ,ఎస్సీ కాలనీలలో ప్రయోగాత్మకంగా ఇంటింటికీ వెళ్లి రక్త పరీక్షలు నిర్వహించే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. అలాగే రూ.4 కోట్ల సీఎస్ఆర్ నిధులతో సీహెచ్‌సీ కి త్వరలో ఆధునిక వైద్య పరికరాలు అందుబాటులోకి రానున్నాయని పేర్కొన్నారు. నియోజకవర్గంలోని చెరువుల పూడిక మట్టిని పేద ప్రజలు తమ ఇళ్ల స్థలాల మెరక కోసం, రైతులు తమ వ్యవసాయ భూముల అభివృద్ధికి వినియోగించుకోవచ్చని సూచించారు. కేవలం లోడింగ్ ఛార్జీలు మాత్రమే చెల్లించి ఎటువంటి అక్రమాలకు తావులేకుండా మట్టిని వినియోగించుకోవాలని కోరారు. గతంలో జరిగిన మట్టి మాఫియా అక్రమాలకు ఈ ప్రభుత్వం పూర్తిగా అడ్డుకట్ట వేసిందని స్పష్టం చేశారు. నిరుపేదల వైద్య అవసరాల కోసం తక్షణమే నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు కు నియోజకవర్గ ప్రజల తరపున ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాల ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ దయాల రాజేశ్వరరావు, ఎన్.ఎస్.పి లెఫ్ట్ మెయిన్ కెనాల్ వైస్ చైర్మన్ ఆళ్ల వెంకట గోపాలకృష్ణ, ఉంగుటూరు మండల టిడిపి అధ్యక్షులు కొలుసు రవీంద్ర, గన్నవరం మండల టిడిపి అధ్యక్షులు గూడపాటి తులసిమోహన్, విజయవాడ రూరల్ మండల టిడిపి అధ్యక్షులు గొడ్డళ్ల చిన్న రామారావు, దొంతు చిన్నా, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ కొండేటి వెంకటేశ్వరరావు,డైరెక్టర్పాలడుగు మల్లికార్జునరావు, బోడపాటి రవి, కుందేటి చంద్రశేఖర్, బెజవాడ నాగేశ్వరరావు, కొసరాజు సాయిరాం, మేడేపల్లి రమ, చల్లగుల్ల సందీప్, బుస్సే నాగప్రసాద్, చల్లగాలి సునీల్, కలతోటి శ్రీనివాసరెడ్డి, బేతాళ ప్రమీలా రాణి, మాదు శివరాం ప్రసాద్, అట్లూరి నాని, పోతినేని రామకృష్ణ, తంగిరాల శ్రీనివాసరావు, సూరిబోయిన రాంబాబు, బండి భాస్కర్, వేగే కృష్ణారావు, తూమాటి సాంబశివరావు, కడియాల రాజశేఖర్, కొల్లూరు చంద్రకాంత్ మరియు ఎన్డీయే కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం




## నూతన వధూవరులను ఆశీర్వదించిన గోలి ప్రణీత పింగల్ రెడ్డి



**జనసముద్రం న్యూస్ /మే 9**
**యాదాద్రి భువనగిరి ప్రతినిధి:**

బీబీనగర్ మండల పరిధిలోని రహీంఖాన్ గూడ గ్రామపంచాయతి వార్డు సభ్యులు ఎలిమినేటి శంకర్ రెడ్డి వివాహ మహోత్సవానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించినకాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, బీబీనగర్ మండల మాజీ ఎంపిపి,మాజీ జెడ్పిటిసిగోలి ప్రణీత పింగల్ రెడ్డి దంపతులు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గాదె కవిత నరేందర్ రెడ్డి,మాజీ మండల పరిషత్ కోఅప్షన్ సభ్యులు ఎండి. అక్బర్, ఉపసర్పంచ్ గోలి నరసింహ రెడ్డి,మాజీ మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు మంచాల రవి కుమార్, మాజీ ఉపసర్పంచ్ దస్తగిరి,పింగల్ అన్న సేవాదల్ అధ్యక్షులు ఎండి మోయిన్,ప రంకుశం,కాటం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కల్వకుర్తి నియోజకవర్గంలో పలు వివాహ వేడుకలలో పాల్గొన్న జూపల్లి భాస్కర్ రావు



**కల్వకుర్తి జనసముద్రం న్యూస్ మే 9**

కల్వకుర్తి నియోజకవర్గం లో పలు వివాహ వేడుకల్లో పాల్గొని వధూవరులను ఆశీర్వదించిన వెల్దండ సింగిల్ విండో చైర్మన్ జూపల్లి భాస్కర్ రావు గారు చారకొండ సర్పంచ్ గుండె విజేందర్ గౌడ్ చారకొండ సింగల్ విండో చైర్మన్ జల్లే గురువయ్య గౌడ్ గజ్జె యాదయ్య వివిధ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు

## మాజీ పరిశుద్ధ కార్మికురాలు కూరం లక్ష్మమ్మ కుటుంబానికి వైయస్ రెడ్డి ట్రస్ట్ ఆర్థిక సహాయం



**జనసముద్రం న్యూస్ / మేడ్చల్ నియోజకవర్గ ప్రతినిధి:**

మల్కాజ్ గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఏదులాబాద్ డివిజన్,ఎదులబాద్ గ్రామానికి చెందిన మాజీ పరిశుద్ధ కార్మికురాలు కూరం లక్ష్మమ్మ ఇటీవల మరణించిన నేపథ్యంలో,వైయస్ రెడ్డి ట్రస్ట్ చైర్మన్,మాజీ ఎంపీపీ,మేడ్చల్ నియోజకవర్గ బీజేపీ ఇంచార్జ్ ఏనుగు సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు వైయస్ రెడ్డి ట్రస్ట్ తరఫున రూ.5,000/-వేలు ఆర్థిక సహాయాన్ని బీజేపీ నాయకుల చేతుల మీదుగా ఆమె కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఏనుగు సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ గ్రామానికి ఎనలేని సేవలు అందించిన కూరం లక్ష్మమ్మ గారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ,వారి కుటుంబానికి పార్టీ మరియు ట్రస్ట్ ఎల్లప్పుడూఅండగాఉంటాయని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పూలు భాస్కర్ గౌడ్,శక్తి కేంద్రం ఇంచార్జ్ గాయారూ రాజేష్,శ్రవణ్ కుమార్,సంకు మల్లేష్,పూస వెంకటేష్,గట్టగళ్ళ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## రంజిత్ కుమార్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన తుంగతుర్తి రవి



**జనసముద్రం న్యూస్ / మేడ్చల్ నియోజకవర్గ ప్రతినిధి:**

పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కంది రంజిత్ కుమార్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,ఆర్ వి ఫౌండేషన్ చైర్మన్ తుంగతుర్తి రవి. వారితోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు కవిడె కుమార్,ముదిగొండ రమేష్,పవన్ గౌడ్,యాసారం నాగేష్,బర్రె నాగరాజు తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసారు.

## రాయికల్ పట్టణంలోని మార్కెట్ యార్డ్ ను సందర్శించి రైతులతో మాట్లాడిన జగిత్యాల జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్




**జనసముద్రం న్యూస్ జగిత్యాల నియోజకవర్గం (మే 09)**

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.

మార్కెట్లో మక్కాలు దాదాపు రెండు నెలలు అవుతున్న కూడా ఇప్పటివరకు కొనుగోలు చేయలేదని అధికార బలంతో కొందరి నాయకుల ధాన్యాన్ని ఇళ్లలో పోసిన కూడా కంట చేస్తున్నారని సామాన్య రైతులు మార్కెట్లో పోసిన వాటిని పట్టించుకునే నాధుడే లేరు అని అన్నారు ఈ సమస్యపై జగిత్యాల జిల్లా కలెక్టర్ గారికి ఫోన్ లో మాట్లాడి సమస్య తొందరగా పరిష్కరించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు చేయాలని లేదంటే రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని అన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ గోపి మాధవి రాజి రెడ్డి మున్సిపల్ వైస్ చైర్మన్ తురగ సౌజన్య శ్రీధర్ రెడ్డి బర్కాం మల్లేష్ మహిపాల్ రెడ్డి BRS నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మోదీ సభను విజయవంతం చేయాలి కేతావత్ లాలూ నాయక్



**చింతపల్లి, మే 9 జనసముద్రం న్యూస్ ప్రతినిధి:**

ఈ నెల 10వ తేదీన సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించనున్న ప్రధాని నరేంద్ర మోదీ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని బీజేపీ రాష్ట్ర నాయకులు కేతావత్ లాలూ నాయక్ పిలుపునిచ్చారు. ప్రపంచం మొత్తం మెచ్చిన నాయకుడు, దేశ ప్రధాని నరేంద్ర మోదీ సభకు ప్రజలు, పార్టీ శ్రేణులు, మేధావులు భారీ ఎత్తున తరలివచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు. శనివారం చింతపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి పెద్దపీట వేస్తోందని పేర్కొన్నారు. పరేడ్ గ్రౌండ్స్ వేదికగా మోదీ గారు రాష్ట్ర ప్రజలకు అభివృద్ధి దిశగా మార్గనిర్దేశం చేయబోతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు సముద్రాల నగేష్, జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి చనమోని రాములు, జిల్లా ఉపాధ్యక్షులు నరేందర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శులు వెన్నం శేఖర్, గొడుగు శ్రీను, కట్ట సైదులు తదితరులు పాల్గొన్నారు

## చిన్న జిల్లాలు ఏర్పడ్డా ప్రజా సమస్యల పరిష్కారంలో వేగం కనిపించడం లేదు : ఎంపీ ఈటల రాజేందర్





**మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ మే 09**

మేడ్చల్మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన దిశ సమావేశానికి మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ హాజరయ్యారు. సమావేశం అనంతరం మీడియాతో మాట్లాడిన ఎంపీ ఈటల రాజేందర్ పలు కీలక అంశాలపై అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈరోజు సమావేశం 49 నిమిషాలపాటు మాత్రమే జరిగినప్పటికీ ప్రజలకు సంబంధించిన ముఖ్యమైన సమస్యలపై చర్చించామని చెప్పారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను స్థానికంగా నివసిస్తున్న పేద కుటుంబాలకే కేటాయించాలని అధికారులకు సూచించినట్లు తెలిపారు.

ప్రధానమంత్రి ప్రవేశపెట్టిన ఆయుష్మాన్ భారత్ పథకం సరైన స్థాయిలో అమలు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

పేద ప్రజలు ఆరోగ్య సేవలు పొందేందుకు ఈ పథకాన్ని విస్తృతంగా వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరినట్లు చెప్పారు.

అనేక కాలనీల్లో కరెంట్ వైర్లు లూజ్‌గా ఉండి ప్రజలకు ప్రమాదకరంగా మారుతున్నాయని, విద్యుత్ శాఖ అధికారులు ఆయా ప్రాంతాలను గుర్తించిఅంచనాలు సిద్ధం చేయాలని సూచించామని తెలిపారు. అవసరమైన నిధులు మంజూరు చేయించేందుకు తాము సహకరిస్తామని పేర్కొన్నారు.

కేంద్ర ప్రభుత్వం వివిధ రకాల రుణాలను అందించేందుకు సిద్ధంగా ఉన్నప్పటికీ బ్యాంకర్ల నిబంధనలు, అధికారుల నిర్లక్ష్యం కారణంగా సాధారణ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని మండిపడ్డారు.

ఇండస్ట్రీలు, చిన్న వ్యాపారాలు, విద్యారుణాలు వంటి అంశాలను ప్రాధాన్యతగా తీసుకుని గ్యారెంటీల పేరుతో ప్రజలను వేధించవద్దని అధికారులకు స్పష్టం చేసినట్లు తెలిపారు.

“చిన్న జిల్లాలు ఏర్పడితే సమస్యలు త్వరగా పరిష్కారం అవుతాయని భావించాం. కానీ ప్రస్తుతం ఆ పరిస్థితి కనిపించడం లేదు” అని ఎంపీ ఈటల రాజేందర్ వ్యాఖ్యానించారు.

జవహర్‌నగర్, బాలాజీనగర్ డంప్‌యార్డ్ సమస్యపై ఇప్పటికే ముఖ్యమంత్రిని కలిసి మాట్లాడినట్లు తెలిపారు. త్వరలో స్థానికంగా జేఏసీ సమావేశం నిర్వహించి ఆ సమస్యకు శాశ్వత పరిష్కారం తీసుకొస్తామని హామీ ఇచ్చారు.

## ధాన్యం కొనుగోలు ప్రక్రియ మరింత వేగవంతం చేయాలి,

- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,
- మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు,




**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి**
**సిరిపురం మధుకర్ మే 9, 2026: మంచిర్యాల**

జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ మరింత వేగవంతం చేయాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన మంచిర్యాల నియోజకవర్గ స్థాయి సమావేశానికి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రాములు, మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్లా రమ్య లతో కలిసి వ్యవసాయ శాఖ అధికారులు, తహసిల్దారులు, రైస్ మిల్లర్ల అసోసియేషన్, లారీ అసోసియేషన్ ప్రతినిధులు, ఐ కె పి సభ్యులతో వరి ధాన్యం కొనుగోలు, తరలింపు, లారీలు, హమాలీ ఇతర అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల వద్ద నుండి మద్దతు ధర చెల్లించి నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేస్తుందని తెలిపారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ స్వయం సహాయక సంఘాలకు ఇవ్వడం జరిగిందని, ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించేలా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతుల వద్ద గల ధాన్యంను నిబంధనల ప్రకారం పరిశీలించి నాణ్యత, తేమ శాతం, రైతులకు టోకెన్ అందించాలని తెలిపారు. రవాణా శాఖ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తరలించి కొనుగోలు ప్రక్రియ అనంతరం గోదాములకు, రైస్ మిల్లులకు తరలింపు ప్రక్రియ సమర్థవంతంగా చేపట్టాలని, జిల్లాలో చేపట్టిన వారి ధాన్యం సాగులో దాదాపు 65 శాతంమంచిర్యాల నియోజకవర్గంలో జరుగుతుందని తెలిపారు. జిల్లాలో 12 రైస్ మిల్లులు పని చేస్తున్నాయని, కొనుగోలు కేంద్రాల నుండి కేటాయించిన ప్రకారం వచ్చిన లారీలను రోజుకు కనీసం 10 లారీలకు తగ్గకుండా ధాన్యం దిగుమతి చేసుకోవాలని తెలిపారు. జిల్లాలో ధాన్యం నిల్వ చేసేందుకు 6 గోదాములు అందుబాటులో ఉన్నాయని, జైపూర్ లోని సుముఖ గోదాములో 35వేల మెట్రిక్ టన్నుల ధాన్యం నిల్వ చేయవచ్చని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో 11 మెట్రిక్ టన్నుల నుండి 12 మెట్రిక్ టన్నుల వరకు కొనుగోలు చేసే అవకాశం ఉందని, ఇప్పటి వరకు 25 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని తెలిపారు. ఈ నెల చివరి వరకు వీలైనంత ధాన్యం కొనుగోలు చేయాలని, 80 శాతం దాన్యం కొనుగోలు పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అకాల వర్షాల కారణంగా రైతుల వద్ద నుండి కొనుగోలు చేస్తున్న ధాన్యాన్ని తడవకుండా రైతుల సంక్షేమం లో భాగంగా గోదాములలో నిలువ చేయడం జరుగుతుందని, ఈ క్రమంలో గోదాములు పూర్తిగా నిండిన అనంతరం అవసరం మేరకు నూతన గోదాములు గుర్తించి నిల్వ చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. లారీలు, అందుబాటులో ఉన్న ట్రాక్టర్ల ద్వారా ధాన్యం తరలించేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించిందని, గోదాముల సామర్థ్యం, హమాలీల సంఖ్యను పూర్తిగా వినియోగిస్తూ నిల్వలను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. జిల్లాలో మిల్లింగ్ సామర్థ్యాన్ని మరింత పెంచేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని, రవాణా వాహనాలను మిల్లులకు తగిన విధంగా కేటాయించి, వరి ధాన్యం రవాణా, అన్‌లోడింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు.

మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, మాట్లాడుతూ మంచిర్యాల నియోజకవర్గ పరిధిలోని దండేపల్లి, లక్షెట్టిపేట, హాజీపూర్ మండలాల పరిధిలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని తెలిపారు. ధాన్యం కొనుగోలులో ప్రభుత్వ నిబంధనలను పాటిస్తూ రైతుల వద్ద నుండి నాణ్యమైన ధాన్యం కొనుగోలు చేయాలని తెలిపారు. దండేపల్లి లో దాదాపు 40 వేల ఎకరాలు, లక్షెట్టిపేట మండలంలో దాదాపు 28 వేల ఎకరాలు, హాజీపూర్ లో 6 వేల ఎకరాలలో వరి సాగు జరుగుతుందని, ఈ ప్రకారంగా వచ్చే ధాన్యం కొనుగోలు చేసేందుకు ప్రణాళికలతో సిద్ధంగా ఉండాలని,లారీలు,హమాలీలలభ్యత పరిశీలించుకుని అవసరం మేరకు సమకూర్చే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. సంబంధిత శాఖల అధికారులు తమ శాఖ పూర్తి స్థాయి ప్రగతి నివేదికలతో సమావేశానికి హాజరు కావాలని తెలిపారు. కొనుగోలు ప్రక్రియలో రైస్ మిల్లులు, లారీలు, హమాలీలు, కొనుగోలు కేంద్రాలలో తలెత్తే సమస్యలను పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## హేమాద్రి శ్రీ వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో ఘనంగా విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం

### - ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర మంత్రి సీతక్క




**జనసముద్రం న్యూస్ / మేడ్చల్ నియోజకవర్గ ప్రతినిధి:**

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కీసర దాయర లో హేమాద్రి శ్రీ వేంకటేశ్వరస్వామి వారి దేవస్థానంలో విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం మరియు ఆలయ పునరుద్ధరణ కార్యక్రమాలు అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. ఈ శుభకార్యక్రమానికి ఆలయ కమిటీ చైర్మన్ కందాడి హన్మంత్ రెడ్డి,అంజిరెడ్డి ల ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా రాష్ట్ర పంచాయతీ రాజ్,గ్రామీణాభివృద్ధి మరియు మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క,ములుగు జిల్లా డీసీసీ అధ్యక్షులు అశోక్,(టీజీఎస్పీపిసిఆర్) మెంబెర్ సరిత,పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మరియు ఆర్.వి ఫౌండేషన్ చైర్మన్ తుంగతుర్తి రవి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో కవిడె కుమార్,ముదిగొండ రమేష్,పవన్‌గౌడ్,బండిరాళ్లభాస్కర్,యాసారంనాగేష్ ,బర్రె నాగరాజు,సాయిరాం రెడ్డి మరియు మున్సిపల్ అధ్యక్షులు,యువజననాయకులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.


## పోలీస్ స్టేషన్ ముందు స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు




**ఎల్కతుర్తి మే 09,(జనసముద్రం)**

హన్మకొండ జిల్లా ఎల్కతుర్తి పోలీస్ స్టేషన్ ముందు ఉన్న నేషనల్ హైవేపై ప్రజల భద్రత దృష్ట్యా మళ్లీ మూడు స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేసినట్లు ఎల్కతుర్తి సీఐ పులి రమేష్, ఎస్ఐ నరసింహారావు తెలిపారు. గతంలో ఉన్న స్పీడ్ బ్రేకర్లు రహదారి విస్తరణ, కొత్తగాడాంబర్ వేయడం కారణంగా తొలగించబడిన విషయం తెలిసిందే. పోలీస్ స్టేషన్ ముందు వాహనాలు అధిక వేగంతో ప్రయాణించడం వల్ల ప్రమాదాల అవకాశాలు పెరుగుతున్న నేపథ్యంలో వాహనదారులు, పాదచారుల రక్షణ కోసం ఈ చర్యలు చేపట్టినట్లు అధికారులు పేర్కొన్నారు. వాహనదారులు ఎల్కతుర్తి పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతంలో నెమ్మదిగా ప్రయాణిస్తూ ట్రాఫిక్ నియమాలు పాటించాలని, స్పీడ్ బ్రేకర్ల వద్ద అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగానే ఈ ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మండల బిఆర్ఎస్ నాయకులు



**జనసముద్రం న్యూస్ /యాదాద్రి భువనగిరి ప్రతినిధి:**
బీబీనగర్ మండల పరిధిలోని నెమరగోముల (బాగ్దాయరా) గ్రామానికి చెందిన కొరిమిల్ల లక్ష్మీ - నరసింహారెడ్డి దంపతుల కుమారుడు ప్రదీప్ రెడ్డి - గౌతమి రెడ్డిల వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎంపీపీ యర్కల సుధాకర్ గౌడ్,బీబీనగర్ పిఏసిఎస్ డైరెక్టర్ సంకూరి నాగరాజు,వార్డు సభ్యులు గొట్టిముక్కల నరేందర్ రెడ్డి,గడ్డం నర్సింగ్ రావు,పసుపుల నర్సింగ్ రావు, బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఆముదాల శ్రీధర్ గౌడ్,ప్రధాన కార్యదర్శులు ఎండి.సాదక్ ఖాన్,పోగాకు పరమేష్,నాయకులు కొలిచెలిమే ఐలయ్య,పంపరి ఎల్లయ్య,కవాటి వెంకటేష్,కొరిమిల్ల గణేష్ రెడ్డి,ఆముదాల సౌశీల్,ఎండి.వినాయత్ ఖాన్,కొలిచెలిమే దయాకర్,గడ్డం రమేష్,మబ్బుల్ ఖాన్,ఆలకుంట్లఐలయ్య,నెమరగోముల వెంకటేష్,కొలిచెలిమే అనిల్,ఆముదాల గణేష్,సీస పాండు,

# మెగా జాబ్ మేళాకి నిరుద్యోగ యువత నుంచి విశేష స్పందన

**- స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం లక్ష్యంగా కుంభం పౌండేషన్ కృషి చేస్తుంది**




**జనసముద్రం న్యూస్ / యాదాద్రి భువనగిరి ప్రతినిధి:**
భువనగిరి పట్టణంలో కుంభం పౌండేషన్ ఆధ్వర్యంలో న్యూ డైమెన్షన్ స్కూల్లో నిర్వహిస్తున్న మెగా జాబ్ మేళా కార్యక్రమానికి నిరుద్యోగ యువత నుంచి విశేష స్పందన లభిస్తోంది.భువనగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి శుక్రవారం రోజున జ్యోతి ప్రజ్వలన చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించగా,ఇప్పటి వరకు 2600 పైచిలుకు మంది అభ్యర్థులు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకున్నారు.అందులో ఇప్పటికే 1800 మందికి స్క్రీనింగ్ నిర్వహించి టోకెన్ కేటాయింపు చేయడం జరిగింది.ఆదివారం రోజున వివిధ ప్రముఖ కంపెనీల ప్రతినిధులు నిర్వహించే ఇంటర్వ్యూల అనంతరం ఎంపికైన అభ్యర్థులకు ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి స్వయంగా నియామక పత్రాలు అందజేయనున్నారు.ఈ మెగా జాబ్ మేళా ద్వారా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం లక్ష్యంగా కుంభం ఫౌండేషన్ కృషి చేస్తోందని నిర్వాహకులు తెలిపారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన బీబీనగర్ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్



**జనసముద్రం న్యూస్ / యాదాద్రి భువనగిరి ప్రతినిధి:**
బీబీనగర్ మండల పరిధిలోని రహీంఖాన్ గూడ గ్రామ వార్డు సభ్యులు ఎలిమినేటి శంకర్ రెడ్డి - పల్లవి ల వివాహానికి హాజరై నూతన వధూవరును ఆశీర్వదించిన బీబీనగర్ సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పంజాల వెంకటేష్ గౌడ్,వార్డు సభ్యులు నెల్లుట్ల శ్రీశైలం మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు నెల్లుట్ల చంద్రవాస్,బెండ ప్రవీణ్, ఎర్రబోతు నర్సింగరావు,పంజాల ప్రదీప్ గౌడ్,యూత్ కాంగ్రెస్ పట్టణ శాఖ ఉప్పలంచి అధ్యక్షులు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి కుటుంబానికి సొంతింటి కలను సహకారం చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

## - ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి





**జనసముద్రం న్యూస్ / యాదాద్రి భువనగిరి ప్రతినిధి:**
భువనగిరి పట్టణంలోని ప్రగతి నగర్ వార్డులో శనివారం రోజున నిర్వహించిన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమంలో భువనగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే కుంభంఅనిల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా నూతన గృహప్రవేశం చేసిన లబ్ధిదారులు ముదిగొండ మమత,గుంజ మానసలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, అర్హులైన ప్రతి కుటుంబానికి సొంతింటి కలను సాకారం చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.
ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా పేద ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడుతున్నాయని, ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ఎన్నో కుటుంబాలకు శాశ్వత నివాస సౌకర్యం కల్పిస్తున్నామని తెలిపారు ప్రజల ఆశయాలకు అనుగుణంగా అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలను మరింత ముందుకు తీసుకెళ్తామని తెలియజేశారు.ఇందిరమ్మ ఇళ్ల మంజూరు చేసి తమ సొంతింటి కలను నిజం చేసినందుకు లబ్ధిదారులు ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి, ముఖ్యమంత్రికి,రాష్ట్రప్రభుత్వానికికృతజ్ఞతలుతెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ చైర్మన్ అవేస్ చిస్తీ,మున్సిపల్ వైస్ చైర్పర్సన్ పోతంశెట్టి మంజుల వెంకటేశ్వర్లు,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కూర వెంకటేష్, కౌన్సిలర్లు,స్థానిక ప్రజాప్రతినిధులు,నాయకులు, లబ్ధిదారులుమరియుప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వివాహ మహోత్సవాల్లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి

## నూతన వధూవరులను ఆశీర్వదించిన కేకే మహేందర్ రెడ్డి

**జనసముద్రం రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి మే 9**
ఎల్లారెడ్డిపేట మండలం అల్మాస్పూర్ గ్రామానికి చెందిన ఏఎంసి డైరెక్టర్ శెట్టిపల్లి బాలయ్య స్వప్న ల కుమార్తె భవిత కు నాగరాజు తో శనివారం జరిగిన వివాహ వేడుకల్లో సిరిసిల్ల శాసనసభ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ శ్రేణులతోకలిసి నూతనవధూవరులను ఆశీర్వదించినారు, నిండు నూరేళ్లు చిలుకా గోరింకల చిరకాలం కలిసి జీవించాలని వారు ఆకాంక్షించారు,
ఈ వివాహ మహోత్సవ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ షేక్ సభేరా బేగం గౌస్ వైస్ ప్రెసిడెంట్ గుండాడి రాంరెడ్డి, మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లక్ష్మారెడ్డి సర్పంచుల పోరం మండల అధ్యక్షులు దొమ్మాటి నరసయ్య సర్పంచులు సిర్రం నాగరాజు యాదవ్ వెంకట్ రెడ్డి బాపురెడ్డి , కిషన్ ముదిరాజ్, ఉప సర్పంచ్ రవీందర్ గుప్తా మాజీ సర్పంచ్ ముక్క శంకర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వంగ గిరిదర్ రెడ్డి బండారి బాల్రెడ్డి జనార్ధన్ సంతోష్ మాదాసు బాబు మెండే శ్రీనివాస్ యాదవ్ షకీల్ తదితరులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు



# జిల్లాలో లాడ్జిల ను నడిపించే యాజమాన్యాలు నిబంధనలను కచ్చితంగా పాటించాలి

**- కొత్తగూడెం ఐ ఎమ్ ఎ ఫంక్షన్ హాలులో జిల్లాలోని లాడ్జిల యజమానులకు అవగాహనా సదస్సును ఏర్పాటు చేసి పలు సూచనలు చేసిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**






**జనసముద్రం న్యూస్ ప్రతినిధి: ఉబ్బనపల్లి ప్రసాద్ మే:09**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జిల్లాలో లాడ్జిలను నడిపించే యజమానులు నేరచేదనలో నేరాలను నియంత్రించడంలో పోలీసు వారికి సహకరించాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సూచించారు శనివారం కొత్తగూడెం పట్టణంలోని ఎమ్ ఏ ఫంక్షన్ హాలులో లాడ్జిల నిర్వాహకులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి ఎస్పీ వారికి పలు సూచనలను చేశారు లాడ్జిలలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలకు తావు లేకుండా ఖచ్చితమైన నియమ నిబంధనలను పాటిస్తూ సామాజిక బాధ్యతను కలిగి ఉండి పోలీసు వారికి సహకరించాలని కోరారు ఈ సందర్భంగా లాడ్జీ యాజమాన్యాలకు పలు సూచనలను చేశారు
లాడ్జిల యాజమాన్యాలు పాటించాల్సిన ముఖ్యమైన సూచనలు ప్రతి అతిధి నుండి ఖచ్చితంగా ప్రభుత్వం జారీ చేసిన ఎదో ఒక గుర్తింపు కార్డు ఆధార్ ఓటర్ ఐడి పాస్ పోర్ట్ డ్రైవింగ్ లైసెన్స్ తీసుకోవాలి లాడ్జీలో చేరే వారి పేరు పూర్తి చిరునామా ఫోన్ నంబర్ వచ్చిన సమయం వెళ్ళే సమయాన్ని రిజిస్టర్లో స్పష్టంగా నమోదు చేయాలి గదుల్లో ఉన్న వారిని కలపడానికి వచ్చే విజిటర్లను నేరుగా లోపలికి పంపకూడదు రిసెప్షన్ వద్ద వారి వివరములు ఫోన్ నంబర్ నమోదు చేసుకున్న తర్వాత వంపాలి విదేశీయులు ఎవరైనా లాడ్జిలో స్టే చేస్తే వారి వివరములు 24 గంటల లోపు ఆన్లైన్ ద్వారా పారం సి రూపంలో పోలీసులకు సమర్పించాలి ప్రతిరోజు ఉదయం 6 గంటలకు రిజిస్టర్లోని సమాచారము గుర్తింపు కార్డుల జిరాక్స్ కాపీలను సంబందిత పోలీస్ స్టేషన్లో సమర్పించాలి ఎంట్రన్స్ రిసెప్షన్ కారిడార్ బయటవైపు రోడ్డు కనిపించే విధంగా రాత్రి వేళల్లో కూడా స్పష్టంగా కనిపించేలా పని చేసే స్థితిలో ఉన్న సి సి టి వి కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలి వీటి ఫుటేజిని కనీసం 30 రోజుల వరకు భద్రపరచాలి అనుమానాస్పదంగా అనిపించే లగేజిని తనిఖీ చేయాలి అధిక మొత్తంలో బ్యాగులు లేదా అనుమానిత వస్తువులు ఉంటే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలి
అనుమానిత వ్యక్తులు ఎవరైనా ఉన్నా లేదా తప్పుడు వివరాలు ఇస్తున్నారని అనిపించినా లాడ్జి గదుల్లో మద్యం సేవించడం జూదం ఆడటం లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినా అపరిచిత వ్యక్తులు గ్రూపులుగా వచ్చి బస చేసినా వెంటనే స్థానిక పోలీసు స్టేషన్ కి లేదా డయల్ 100 కు సమాచారం అందించాలి
స్థానిక పోలీస్ స్టేషన్ SHO నంబర్లను ఎల్లప్పుడూ రిసెప్షన్ వద్ద అందుబాటులో ఉంచుకోవాలి పోలీసులుఎవరైనా నిందితుల కోసం గాలిస్తున్నపుడు వారికి సహకరించాలి ఫైర్ సేఫ్టీ నిబంధనలు పాటించాలి మంటను అదుపు చేసే వస్తువులను అందుబాటులో ఉంచుకోవాలి అత్యవసర ఎగ్జిట్ ను కలిగి ఉండాలి
రిసెప్షన్ డెస్క్ క్రింద అత్యవసర అలారం ఏర్పాటుచేసుకోవాలి ఏదైనా ప్రమాదం లేదా గొడవ జరిగినప్పుడు దాన్ని నొక్కితే వెంటనే అలారం మోగేలా లేదా దగ్గరలోని పోలీస్ స్టేషనుకు సమాచారం వెళ్ళేలా ఉండాలి సిబ్బంది యొక్క వివరములు వారి పూర్వాపరాలను పోలీసు వెరిఫికేషన్ చేయించుకోవడం మంచిది. లాడ్జిలో సెక్యూరిటీ గార్డులను నియమించుకుంటే వారు గుర్తింపు పొందిన ఏదైనా సెక్యూరిటీ ఏజెన్సీకి చెందిన వారై ఉండాలి వారి వెరిఫికేషన్ తప్పనిసరిగా చేసి ఉండాలి ఈ నిబంధనలను ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడమే కాకుండా లాడ్జి లైసెన్సు రద్దు చేయబడుతుంది

# ఎల్కతుర్తిలో ప్రజలకు భద్రతా సూచనలు చేసిన పోలీసులు

**- ఇతర రాష్ట్రాల కూలీలపై అప్రమత్తంగా ఉండాలి: సీఐ పులి రమేష్**
**- అనుమానాస్పద వ్యక్తుల సమాచారం వెంటనే పోలీసులకు ఇవ్వండి**
**- భద్రత కోసం ఆధార్ వివరాలు తప్పనిసరి: ఎల్కతుర్తి పోలీసులు**



**ఎల్కతుర్తి మే 09(జనసముద్రం)**
హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం ఇతర రాష్ట్రాల నుంచి వచ్చి మండలంలో పనిచేస్తున్న కూలీలు, కార్మికుల విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎల్కతుర్తి సీఐ పులి రమేష్ సూచించారు. మండల కేంద్రంలో రోజు రోజుకు వివిధ రాష్ట్రాల నుంచి కుటుంబాలు వచ్చి నివసిస్తూ జీవనోపాధి పొందుతున్నాయని తెలిపారు.
రిలయన్స్ కంపెనీ, గ్రానైట్ పరిశ్రమలు, గోదాములు, ఎస్ఆర్ ఇంజినీరింగ్ కాలేజీ వంటి ప్రైవేట్ సంస్థల్లో పనిచేస్తూ కొందరు ఇళ్లను అద్దెకు తీసుకుని నివసిస్తున్నారని, మరికొందరు చిన్నచిన్న వ్యాపారాలు, ఇంటి పనులు, రోజువారీ కూలి పనులు చేస్తూ జీవిస్తున్నారని పేర్కొన్నారు.
ఇలాంటి పరిస్థితుల్లో ప్రజలు జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన ఘటనను ఉదాహరణగా ప్రస్తావిస్తూ, ఇంటి పనుల కోసం నియమించుకునే వ్యక్తుల వివరాలను పూర్తిగా తెలుసుకోవాలని సూచించారు.
అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాలు కనిపించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.
మండలంలో నివసిస్తూ పనిచేస్తున్న వారి ఆధార్ కార్డు ప్రతులు ఇంటి యజమానుల వద్ద తప్పనిసరిగా ఉండాలని తెలిపారు.
ఇది ద్వేషభావంతో కాకుండా భద్రతా పరమైన జాగ్రత్త చర్యగా భావించాలని చెప్పారు.
ప్రజలు తమ పరిసరాల్లో నివసిస్తున్న వారి వివరాలపై కొంత అవగాహన కలిగి ఉండాలని, ఏదైనా అనుమానం వచ్చిన వెంటనే “100”కు కాల్ చేసి పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.
ప్రజలసహకారంతోనేశాంతిభద్రతలనుకాపాడగలమని పేర్కొన్నారు.
పోలీసు శాఖ ప్రజల భద్రత కోసం ఎప్పుడూ అప్రమత్తంగా పనిచేస్తోందని సీఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ నరసింహారావు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలి

**- ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియపై ప్రత్యేక దృష్టి సారించాలి**
**- విద్యా వారోత్సవాలను విజయవంతం చేయాలి జిల్లా కలెక్టర్ అంకిత్**




**జనసముద్రం న్యూస్ ప్రతినిధి:ఉబ్బనపల్లి ప్రసాద్ మే:09:**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు శనివారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు సంబంధిత ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో ధాన్యం కొనుగోలు ఫార్మర్ రిజిస్ట్రీ సెన్సస్ విద్యా వారోత్సవాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియను అన్ని జిల్లాల్లో వంద శాతం పూర్తి చేసేలా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు సెల్ఫ్ ఎన్యుమరేషన్‌కు ఒక్కరోజు మాత్రమే గడువు మిగిలి ఉండటంతో ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు రాష్ట్రవ్యాప్తంగా పది లక్షలకు పైగా ప్రభుత్వ ఉద్యోగులు ఉన్నందున ప్రతి ఉద్యోగి స్వీయ గణన తప్పనిసరిగా పూర్తి చేసుకోవాలని అన్నారు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని, కొనుగోలు ప్రక్రియలో జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఈ నెల 11వ తేదీ నుంచి నిర్వహించే విద్యా వారోత్సవాలను అన్ని శాఖలు సమన్వయంతో విజయవంతం చేయాలని కోరారు ఐడీఓసీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి సంబంధిత జిల్లా అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అంకిత్ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం మాట్లాడుతూ జిల్లాలో ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియను వేగవంతం చేసేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికతో ముందుకు సాగాలని అధికారులను ఆదేశించారు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సమర్థవంతంగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని సూచించారు విద్యా వారోత్సవాలను ప్రభుత్వం నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం పకడ్బందీగా నిర్వహించి విజయవంతం చేయాలని తెలిపారు అలాగే సెన్సస్ కార్యక్రమంపై సూపర్వైజర్లు ఎన్యుమరేటర్లతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి పూర్తి స్థాయి దిశానిర్దేశం చేయాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించారు ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన పౌరసరఫరాల శాఖ జిల్లా అధికారి ప్రేమ్ కుమార్ వ్యవసాయ శాఖ అధికారి బాబురావు మార్కెటింగ్ శాఖ అధికారి నరేందర్ సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

# సాయిరాం యూత్ ఆధ్వర్యంలో భీమారంలో ఉచిత వైద్య శిబిరం,

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మే 9,2026:**
భీమారం గ్రామపంచాయతీ పరిధిలోని రావిచెట్టు వద్ద సాయిరాం యూత్ ఆధ్వర్యంలో (కరీంనగర్) కు చెందిన సన్ రైజ్ హాస్పిటల్ సహకారంతో పేద, బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం ఉచిత వైద్య శిబిరాన్ని శనివారం రోజున ఏర్పాటు చేశారు, ఉచిత వైద్య శిబిరంలో స్థానిక ప్రజలకు సన్ రైజ్ హాస్పిటల్(కరీంనగర్) వైద్యులు ఉచిత గుండె పరీక్షలు, ఈసీజీ, టు డి, ఈ సి ఓ, బిపి, షుగర్, రక్తపోటు, పరీక్షలు నిర్వహించి మందులో అందజేశారు, ఈ కార్యక్రమంలో వైద్యులు రంజిత్, సాయిరాం యూత్ సభ్యులు, పూసాల రుద్ర శర్మ, కొత్త పోటు మహేష్ రెడ్డి, సమ్మిరెడ్డి, కమ్మ గౌని సాయి తేజ గౌడ్, రంజిత్ రెడ్డి, వేముల ప్రణీత్ గౌడ్, పూసల రాజు, గుండా సాయి కిరణ్, పాల్గొన్నారు





# నిరుపేదల ఆరోగ్యానికి భరోసా 'ముఖ్యమంత్రి సహాయ నిధి': ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు

- గన్నవరంలో ఘనంగా 118 మందికి చెక్కుల పంపిణీ కార్యక్రమం
- లబ్ధిదారుల ముఖాల్లో చిరునవ్వులు.. ప్రభుత్వానికి కృతజ్ఞతలు
- ప్రజాదర్బార్ ద్వారా వినతుల స్వీకరణ - తక్షణ పరిష్కారానికి ఆదేశం



**గన్నవరం:జనసముద్రం ప్రతినిధి సురేష్**

ఆపదలో ఉన్న పేద ప్రజలను ఆదుకోవడంలో ముఖ్యమంత్రి సహాయ నిధి (జవీ=ఖీ) కీలక పాత్ర పోషిస్తోందని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, గన్నవరం శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. శనివారం గన్నవరంలోని తన నివాసం మరియు ఎమ్మెల్యే కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నియోజకవర్గవ్యాప్తంగా మంజూరైన 118 సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను ఆయన లబ్ధిదారులకు స్వయంగా అందజేశారు.

**ఈ సందర్భంగా యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ..**

నియోజకవర్గంలో ఎవరూ ఆరోగ్య సమస్యల కారణంగా ఆర్థికంగా కుంగిపోకూడదన్నదే ప్రభుత్వ ఉద్దేశమని తెలిపారు. గతంలో దరఖాస్తు చేసుకున్న వారి వివరాలను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ, గరిష్ట స్థాయిలో నిధులు మంజూరయ్యేలా కృషిచేస్తున్నామని వివరించారు. ఈ రోజు పంపిణీ చేసిన 118 చెక్కులు బాధితుల కుటుంబాలకు కొండంత అండగా నిలుస్తాయని ఆయన ఆకాంక్షించారు. ప్రజా సేవకే తన ప్రథమ ప్రాధాన్యతని, అభివృద్ధి మరియు సంక్షేమం రెండు కళ్లుగా గన్నవరం నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతామని ధీమా వ్యక్తం చేశారు.

చెక్కుల పంపిణీ అనంతరం నిర్వహించిన 'ప్రజాదర్బార్'కు నియోజకవర్గంలోని గన్నవరం, ఉంగుటూరు, విజయవాడ రూరల్, బాపులపాడు మండలాల నుండి ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. పింఛన్లు, రేషన్ కార్డులు, భూ సమస్యలు మరియు స్థానిక మౌలిక సదుపాయాల గురించి ప్రజలు ఎమ్మెల్యేకు విన్నవించుకున్నారు. ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించిన ఆయన, కొన్ని సమస్యలకు అక్కడికక్కడే పరిష్కారం చూపగా, మరికొన్నింటిపై సంబంధిత శాఖల అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ఎమ్మెల్యే చొరవతో తమకు ఆర్థిక సాయం అందడంపై లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు. కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొంది ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న తమను ప్రభుత్వం ఆదుకోవడం పట్ల ముఖ్యమంత్రికి, ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ముఖ్య నాయకులు, వివిధ మండలాల ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు మరియు ఎమ్మెల్యే కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

# శెట్టి కోటి వీరయ్య ధర్మపత్ని బసవమ్మ జ్ఞాపకార్థం శ్రీ వాసవి సేవా అన్నప్రసాద పర్యవేక్షణలో..

## భోజనాల పంపిణీ కార్యక్రమం

**జనసముద్రంన్యూస్, కారంపూడి, మే 9 :**

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం కారంపూడి పట్టణంలోని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం వద్ద శ్రీ వాసవి సేవ అన్నప్రసాద కమిటీ పర్యవేక్షణలో మహా అన్నదాన కార్యక్రమాలు నిర్వహణలో భాగంగా శనివారం కీర్తిశేషులు శెట్టి రామ కోటయ్య ధర్మపత్ని రామకోటమ్మ జ్ఞాపకార్థం కీర్తిశేషులు శెట్టి కోటి వీరయ్య ధర్మపత్ని బసవమ్మ జ్ఞాపకార్థం అన్నప్రసాద భోజనాలకు సహాయ సహకారాలు అందించినవారు.

శెట్టి హనుమంతరావు ధర్మపత్ని ఉమామహేశ్వరి మరియు కుటుంబ సభ్యులు సహకారం అందించారు.

శ్రీ వాసవి సేవా అన్నప్రసాద కమిటీ ఫౌండర్ భవిరిశెట్టి రామారావు, శెట్టి అనిల్ ,శెట్టి నరేంద్ర, శెట్టి ప్రసాద్, అన్నప్రసాద మహిళా కమిటీ సభ్యులు చిన్ని లక్ష్మి, సముద్రాలపద్మ, బళ్లారి పార్వతి, చింతల శారద, మక్కపాటి అరుణ, కోట వరలక్ష్మి, కోట పాండు,





తదితరులు ఈ నారాయణ సేవా కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మద్దిరేవుల ఈడిగపల్లి లో మోటర్ చెడిపోయి త్రాగునీటి ఇక్కట్లు

## వారం రోజులైనా పట్టించుకొని స్పెషల్ ఆఫీసార్ ,పంచాయతీ అధికారి

**లక్కిరెడ్డిపల్లి:జనసముద్రం న్యూస్ మే 10**

మండలం లోని మద్దిరేవుల గ్రామ సచివాలయం పరిధిలోని ఈడిగపల్లి లో త్రాగునీరు మోటర్ చెడిపోయి వారం రోజులు అయినది. దీంతో త్రాగునీటికి ఇబ్బంది ఏర్పడింది. జీవాలు, ప్రజలు ఇబ్బందులను పట్టించుకొనే నాధుడే కరువయ్యారు. గ్రామ సెక్రటరీ నీ అడుగుదామని ఆయన దృష్టికి తీసుకెళుదామంటే సచివాలయానికి రాకుండా లక్కిరెడ్డిపల్లి లోని అన్ని గ్రామ పంచాయతీల సేవలు చేయడానికి అంకితం అయ్యాడని గ్రామస్థులు చెబుతున్నారు. గ్రామ ములో త్రాగునీటి కొరతతో ఇబ్బందులు పడుతున్న అధికార పార్టీ గ్రామ నాయకులకు చెపుదామన్న ఫోన్ తీయకుండా కాలం గడుపుతున్న వైనం. త్రాగునీటి కష్టాల ఎవరికి చెప్పుకోవాలి అని మహిళలు అంటున్నారు.



ఉన్న మోటర్ చెడిపోయింది మరొక మోటర్ ఉన్న అందులోని త్రాగునీరు సరిపోవటలేదని గంటల తరబడి మండుటెండలో ఉన్నా నీరు రావడం లేదని గ్రామస్థులు అంటున్నారు. బోరులో నీరు సరిపడా ఉన్నప్పటికీ మోటర్ తయారు చేయించే వారు లేరని గతంలో ఎప్పుడూ ఇలాంటి త్రాగునీరు వెతలు చూడలేదని వారు పేర్కొన్నారు. అదేవిధంగా జి ఎం ఆర్ కాలనీ లో కూడా మోటర్ చెడిపోయి త్రాగునీటికి ఇబ్బందులు పడుతున్నామని ఆ గ్రామస్థులు చెబుతున్నారు. మాజీ సర్పంచ్ తుమ్మల చంద్రమ్మ దృష్టికి విషయం తెలుపగా గతంలో నెహ్రూ నగర్, ఈడిగపల్లిలో కొత్తగా మోటర్లు బిగించి త్రాగునీరు సరఫరా చేసినా మిగతా గ్రామాలలో కూడా మోటర్లు తయారు చేయించి త్రాగునీరు వెతలు తీర్చిన పంచాయతీ అధికారులు ఇప్పటికీ త్రాగునీటి బిల్లులు చెల్లించలేదని జిల్లా అధికారులు, అధికారపార్టీ నాయకులు బిల్లులు నిలుపుదల చేయనున్నారని మండల అధికారిని, గ్రామ సెక్రెటరీ వారిపై సాకులు చెబుతున్నారని ఆవేదన ఆమె వ్యక్తం చేశారు.

గత ఐదు సంవత్సరాలలో త్రాగునీటి ఇబ్బందులు ఎప్పుడూ ప్రజలు ఎదుర్కోలేదని అన్నారు. కరోనా సమయంలోనూ ప్రజల ఇబ్బందులు తీర్చామని, త్రాగునీటి కష్టాల బారినా పడకుండా ఆదు కున్నామన్నారు.పంచాయతీ అధికారులు చొరవ చూపి త్రాగునీటి మోటర్ రిపేర్లు చేయాలని ఆదేశిస్తే ఇప్పటికైనా నా వంతుగా త్రాగునీటి సరఫరా ప్రజలకు అందించుటకు కృషి చేస్తానని పేర్కొన్నారు. గ్రామ పంచాయతీ లో నిధులు ఉన్నా పాత బిల్లులు చెల్లించకుండా అధికారులు జాప్యం చేయడం ఎంతవరకు సమంజసం అని విమర్శించారు.

ఇంత జరుగుతున్న గ్రామ అధికారులు గ్రామ సచివాలయానికి రాకుంటే నేను ఎవరిని సంప్రదించాలని ఆమె పేర్కొన్నారు.

# వైఎస్సార్సీపీ సోషల్ మీడియా అధ్యక్షుడి ఇల్లు జేసీబీ తో కూల్చిన కూటమి ప్రభుత్వం





**జనసముద్రం న్యూస్, మదనపల్లి, 9 మే :-**

మదనపల్లి నియోజకవర్గం నిమ్మనపల్లి మండలంలో వైఎస్సార్సీపీ సోషల్ మీడియా అధ్యక్షుడు, దళిత వికలాంగుడు రవితేజ ఇంటిపై జేసీబీతో దాడి చేసి నిర్మాణంలో ఉన్న ఇంటిని పూడ్చివేయడాన్ని వైఎస్సార్సీపీ నాయకులు తీవ్రంగా ఖండించారు. బాధితుడిని పరామర్శించిన నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షులు హర్షవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, ఇది అమానుష చర్య అని ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధిత కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ శ్రీనివాసులు రెడ్డి, రామ్మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వెంకటేశ్వర స్వామి ఆలయ శంకుస్థాపనలో పాల్గొన్న బొడ్డు



**తూర్పుగోదావరి/ సీతానగరం/ మే 09 / జనసముద్రం న్యూస్ :**

మండలంలోని చిన్న కొండెపూడి గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయ శంకుస్థాపన కార్యక్రమానికి రూడా చైర్మన్, తూర్పుగోదావరి జిల్లా టీడీపీ అధ్యక్షులు మరియు రాజానగరం నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీ బొడ్డు వెంకటరమణ చౌదరి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం, గ్రామంలో నూతనంగా నిర్మించిన కళ్యాణమండపాన్ని టిటిడి బోర్డు సభ్యులు అక్కిన మునికోటేశ్వరావుతో కలసి ప్రారంభించారు.



ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఏలూరు జిల్లా ద్వారకాతిరుమలలో వేంచేసి ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి

- మంత్రి ఆనంకు ఘన స్వాగతం పలికిన దేవాదాయ శాఖ అధికారులు, ఆలయ సిబ్బంది, ప్రజాప్రతినిధులు
- మంత్రి ఆనంకు ప్రత్యేక దర్శనం ఏర్పాటు చేసిన దేవస్థాన అధికారులు
- దర్శనానంతరం వేద ఆశీర్వచనం అందుకున్న రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి
- అనంతరం స్థానిక శాసన సభ్యులు మద్దిపాటి వెంకట రాజు తో కలిసి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన మంత్రి ఆనం





**నెల్లూరు, మే 9, జనసముద్రం ప్రతినిధి**

దాదాపు రూ.12 కోట్ల వ్యయంతో నిర్మించనున్న అనివెట్టి మండపం ఫేజ్-2 పనులకు శ్రీకారం చుట్టిన మంత్రి ఆనం భక్తుల సౌకర్యార్థం రూ.12.50 కోట్ల వ్యయంతో నిర్మించనున్న క్యూ కాంప్లెక్స్ పనులను ప్రారంభించిన మంత్రి ఆనం రూ.4.50 కోట్ల వ్యయంతో నిర్మించనున్న శివాలయం ఐదు అంతస్తుల రాజగోపుర నిర్మాణ పనులకు ప్రారంభోత్సవం చేసిన మంత్రి ఆనం ఆలయ అభివృద్ధి, భక్తుల సౌకర్యాల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి ఆనం వ్యాఖ్య ఈ కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక శాసనసభ్యులు మద్దిపాటి వెంకట రాజు ధర్మకర్తల మండలి వంశపారపర్య ధర్మకర్త రాజా సూరనేని వెంకట సుధాకర్ రావు అనువంశిక ధర్మకర్త సురనేని నివృత్తరావు పాలక మండలి సభ్యులు, సంయుక్త కమిషనర్ కార్యనిర్వాహణాధికారి త్రినాధరావు దేవాదాయశాఖఅధికారులు, ఇతర ప్రజాప్రతినిధులు, ఆలయ సిబ్బంది, తదితరులు

# చినకొండేపూడిలో వేంకటేశ్వర స్వామి ఆలయ శంకుస్థాపనలో పాల్గొన్న ఎమ్మెల్యే బత్తుల





**తూర్పుగోదావరి/ సీతానగరం/ మే 09/ జనసముద్రం న్యూస్ :**

మండలంలోని చినకొండేపూడి గ్రామంలో శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయ శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా జరిగింది.

ఈ కార్యక్రమంలో రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ పాల్గొని శంకుస్థాపన చేశారు. అనంతరం గ్రామంలో నూతనంగా నిర్మించిన కళ్యాణమండపాన్ని ఎమ్మెల్యే తన చేతుల మీదుగా ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

RNI:APTEL/2021/16151

జనసముద్రం న్యూస్

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం

Telugu Daily

जनासमुद्रम न्यूस Janasamudram News జన సముద్రం న్యూస్

విలేఖరులు కావలెను

జనసముద్రం న్యూస్ పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..

www.janasamudram.com

www.epaper.janasamudram.com

సంప్రదించండి..9494184136

# పలువురిని పరామర్శించిన జక్కంపూడి

**తూర్పుగోదావరి/ సీతానగరం/ మే 09/ జనసముద్రం న్యూస్:**

స్థానిక మండలంలో రాజానగరం మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు జక్కంపూడి రాజా శనివారం పలు గ్రామాల్లో పర్యటించి పలువురిని పరామర్శించారు.

వంగలపూడిలో అనారోగ్యంతో మృతి చెందిన అంగిన సత్యనారాయణ కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే సింగవరం గ్రామంలో మృతి చెందిన కొయ్యలమూడి లక్ష్మి కుటుంబానికి సంతాపం తెలిపారు. చిన్నకొండెపూడికి చెందిన నంబూరి చిన్న రామ సీత రోడ్డు ప్రమాదంలో మరణించగా కుటుంబ సభ్యులను పరామర్శించారు. అదే గ్రామంలో అనారోగ్యంతో ఉన్న పార్టీ నాయకుడు తోటకూర గజపతిరాజును, అలాగే గుండె ఆపరేషన్ చేయించుకున్న దుర్గ భవానిని కలిసి వారి ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో





స్థానిక వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేరాల నియంత్రణకు ప్రతి ఒక్కరూ సహకరించాలి: భీమడోలు సీఐ పి. కృష్ణ.

- పంగిడిగూడెంలో నూతన చట్టాలపై అవగాహన సదస్సు.
- సీసీ కెమెరాల ఏర్పాటుతోనే గ్రామ రక్షణ.

జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా
మే 9 ద్వారకాతిరుమల ప్రతినిధి.

ప్రజల రక్షణే ధ్యేయంగా ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన చట్టాలపై ప్రతి ఒక్కరూ కనీస అవగాహన కలిగి ఉండాలని భీమడోలు సీఐ పి. కృష్ణ పేర్కొన్నారు. శుక్రవారం రాత్రి ద్వారకాతిరుమల మండలం పంగిడిగూడెం గ్రామంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో గ్రామస్తులతో ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు.



ఈ కార్యక్రమానికి ద్వారకాతిరుమల ఎస్ఐతో కలిసి సీఐ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం సీఐ మాట్లాడుతూ.. దేశంలో పాత చట్టాల స్థానంలో అమల్లోకి వచ్చిన భారతీయ న్యాయ సంహిత , భారతీయ నాగరిక్ సురక్ష సంహిత , మరియు భారతీయ సాక్ష్య అధినియం లలోని ముఖ్య అంశాలను వివరించారు. బాధితులకు త్వరితగతిన న్యాయం జరిగేలా ఈ చట్టాలను రూపొందించినట్లు ఆయన తెలిపారు.ప్రస్తుత సమాజంలో పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల గ్రామస్తులు, ముఖ్యంగా యువత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అపరిచిత వ్యక్తులకు ఫోన్ కాల్స్ ద్వారా వ్యక్తిగత వివరాలు వెల్లడించవద్దని కోరారు. అలాగే, గ్రామంలో శాంతిభద్రతల పరిరక్షణకు, నేరాల అదుపునకు ప్రతి వీధిలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవడం ఎంతో అవసరమని, ఇవి పోలీసులకు మూడవ కన్నులా ఉపయోగపడతాయని వివరించారు.

ఈ కార్యక్రమంలో స్థానిక పోలీస్ సిబ్బంది, గ్రామ నాయకులు, యువత తదితరులు పాల్గొన్నారు.

## చరిత్రలో నిలిచిపోయేలా మహానాడు

- కొడవలూరు మండలం రేగడిచెలిక వద్ద మహానాడు ఏర్పాట్లను ఎంపీ బీద మస్తాన్ రావుతో కలిసి పరిశీలించిన సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి
- ఏర్పాట్లను వివరించిన టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డి, తదితరులు

నెల్లూరు, మే 9, జనసముద్రం జిల్లా ప్రతినిధి.

మే 27, 28, 29 తేదీల్లో మహానాడు అంగరంగ వైభవంగా జరగబోతోంది

తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం తర్వాత తొలిసారిగా నెల్లూరులోమహానాడు నిర్వహిస్తుండటం ఆనందంగా ఉంది

ఇఫ్ కో కిసాన్ సెజ్ ప్రాంగణంలో చాలా విశాలమైన స్థలంలో భారీ ఎత్తున ఏర్పాట్లు జరుగుతున్నాయి



200 ఎకరాలు సభా ప్రాంగణానికి, మరో 300 ఎకరాలు వాహనాల పార్కింగ్ కు సిద్ధమవుతున్నాయి

దశాబ్దాలుగా మహానాడుకు హాజరవుతున్నాం..

నాంపల్లి గ్రౌండ్స్, ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ నుంచి సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్ కు కార్యకర్తలతో కలిసి నడిచిపోయిన రోజులు ఇంకా గుర్తున్నాయి

నెల్లూరులో గతంలో అనేక సభలు నిర్వహించాం.. మహిళా సదస్సు, సారా వ్యతిరేక ఉద్యమ సభతో పాటు అనేక ర్యాలీలు, సభలు విజయవంతంగా నిర్వహించాం



తొలిసారిగా మహానాడు నిర్వహించే అవకాశం వచ్చింది. జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ బాబు నాయకత్వంలో చరిత్రలో నిలిచిపోయేలా మహానాడు అంగరంగ వైభవంగా జరగబోతోంది

రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు 13వ తేదీన మహానాడు ప్రాంగణంలో కమిటీలతో సమీక్ష నిర్వహించబోతున్నారు.




## కంఠమహేశ్వర స్వామి సురమాబ దేవి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం.





- గుడిలో స్వామివాటికి ప్రత్యేక పూజలతో దర్శించుకున్నా పైళ్ల శేఖర్ రెడ్డి
- గుడి నిర్మాణానికి లక్ష రూపాయలు విరాళంగా ఇచ్చిన మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి

జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా మే 9:

భువనగిరి మాజీ శాసన సభ్యులు శ్రీ పైళ్ళ శేఖర్ రెడ్డి భువనగిరి మండలం చందుపట్ల గ్రామంలో గౌడ కులస్థుల ఆరాధ్య దైవ్యం శ్రీ శ్రీ శ్రీ కంఠమహేశ్వర స్వామి సురమాబ దేవి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమ మహోత్సవంలో పాల్గొని గుడిలో ప్రత్యేక పూజలు చేశారు, అలాగే గుడి నిర్మాణానికి లక్ష రూపాయలు విరాళంగా అందజేశారు.

ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ భువనగిరి మండల పార్టీ అధ్యక్షుడు. మరియు. తుక్కాపురం సర్పంచ్ జనగాం పాండు , మాజీ ఎంపీపీ కేశపట్నం రమేష్ , మాజీ జెడ్పిటిసి సుబ్బూరు బీర్ మల్లయ్య చందుపట్ల పిఏ సిఎస్ బ్యాంకు మాజీ చైర్మన్ బాల్గురి మధుసూదన్ రెడ్డి , చందుపట్ల గ్రామ సర్పంచ్ కంకల లలిత కిష్టయ్య గార్లు, సర్పంచుల ఫారం భువనగిరి మండల అధ్యక్షుడు, జక్కా రాఘవేందర్ రెడ్డి తాజ్పూర్ సర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్ , బండ సోమారం సర్పంచ్. కటిక జంగయ్య, బి ఆర్ఎస్ జిల్లా మరియు మండల నాయకులు పుట్టా వీరేష్ యాదవ్, సుబ్బూరు రమేష్, సిలివేరు మధు, జముల రమేష్, చిన్నం పాండు. విశ్వజిత్. నల్లమస్ రాజు గౌడ్ .బాత్కా అశోక్. సర్వీ సంపత్, కంకల మహేష్, నరసింహ నాయక్. శ్రీనివాస్ నాయక్. గోపి నాయక్. తదితరులు పాల్గొన్నారు.

## బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా గోదా వరుణ్ గౌడ్ నియమామకం ..

జనసముద్రం న్యూస్ మే 9:

హైదరాబాద్ లోని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ అధ్వరంలో బీసీ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర సదస్సు శుక్రవారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో జరిగింది.

బిసి సంక్షేమ సంఘం కార్యవర్గ సమావేశంలో నూతనంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా గోధ వరుణ్ గౌడ్ ప్రకటించి నియమామిక పత్రం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ చేతుల మీదుగా అందజేశారు.

**ఈ సందర్భంగా జాజుల శ్రీనివాస్ జాతీయ అధ్యక్షుడు మాట్లాడుతూ**

బీసీ విద్యార్థుల యువజన సంఘం రాష్ట్ర సదస్సు ను ఫీజు రియంబర్మెంట్ స్కీమును పాత పద్ధతిలోనే అమలు చేయాలని ప్రభుత్వానికి హెచ్చరించారు. తెలంగాణలో అగ్రకులాల ప్రభుత్వాలు జీవో నెంబర్ 7 విడుదల చేసి ఫీజుల స్కీంకు ఉరి తీసింది ఫీజు బకాయిలు ఇవ్వకుండా పేద విద్యార్థుల పీకలు పిసుకుతున్నారు ఆయన మండిపడ్డారు ఫీజు



రియంబర్మెంట్ స్కీంను పాత పద్ధతిలోనే కొనసాగించాలని ఆయన డిమాండ్ చేశారు జనాభా 60% పైగా బీసీలను రాజకీయ పార్టీలు పూర్తిగా విస్తరిస్తున్న అని అగ్రకుల రాజకీయ పార్టీలు 2029 నాటికి గోరి కట్టి తీరుతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిసి కుల సంఘల జేఏసీ కుందారం గణేష్ చారి, సంఘం కార్య నిర్వహణ అధ్యక్షుడు కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్, బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు తాటికొండ విక్రమ్ గౌడ్, యువజన సంఘాల జాతీయ అధ్యక్షుడు కనకాల శ్యామ్ కురుమ, గూడూరు భాస్కర బ్రహ్మాచారి, శ్రీనివాస్ చారి తదితరులు పాల్గొన్నారు.

## అపర ఏకాదశి: మే 13న ఉపవాసం, మహోన్నత పుణ్యఫలం

హైదరాబాద్ । మే 9, 2026
జనసముద్రం న్యూస్

హిందూ సంప్రదాయంలో అత్యంత విశిష్టమైన అపర ఏకాదశి ఈ ఏడాది మే 13, 2026 బుధవారం నాడు వస్తోంది. ఈ పవిత్రమైన రోజున ఉపవాసం ఆచరించడం వల్ల అపారమైన పుణ్యఫలం లభిస్తుందని పురాణాలు చెబుతున్నాయి.

ముఖ్యమైన తిథి వివరాలు:

ఏకాదశి ప్రారంభం: మే 12, 2026 మధ్యాహ్నం 09:56 గంటలకు తిథి ప్రారంభమవుతుంది.

ఉపవాస దినం: మే 13న భక్తులు రోజంతా ఉపవాసం ఉండి శ్రీమహావిష్ణువును ఆరాధించాలి.

ఉపవాస విరమణ (పారణ): మే 14 ఉదయం 06:00 నుండి07:41గంటలమధ్యఉపవాస దీక్షను విరమించాలి.

ఈ రోజున భక్తిశ్రద్ధలతో విష్ణుమూర్తిని పూజిస్తే తెలియక



చేసిన పాపాల నుండి విముక్తి లభిస్తుందని, మనసు ప్రశాంతత పొందుతుందని భక్తుల విశ్వాసం.

ఈ వ్రతాన్ని ఆచరించడం వల్ల మోక్షం లభిస్తుందని పండితులు తెలియజేస్తున్నారు.




Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram